

చిత్తశుద్ధితో పనిచేస్తా

- ప్రతిరోజు కార్యాలయంలో అందుబాటులో ఉంటా
- వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్
- సైకిల్‌పై కార్యాలయానికి రాక



సైకిల్‌పై కార్యాలయానికి వస్తున్న ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కూటమి పెద్దలు తనపై విశ్వాసం ఉంచి విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) చైర్మన్ బాధ్యతలు అప్పగించారని, వారి అంచనాల మేరకు పనిచేస్తానని ప్రణవ్‌గోపాల్ చెప్పారు. ఆయన సోమవారం సాయంత్రం వీఎంఆర్‌డీఏ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. దీనికి ముందు ఆయన ఎంవీపీ కాలనీలోని తన ఇంటి నుంచి సైకిల్‌పై బయలుదేరి సంపత్ వినాయకుడి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం వీఎంఆర్‌డీఏ కార్యాలయానికి వెళ్లారు. తనను అభినందించడానికి వచ్చేవారు శాలువాలు, పూలబొకేలు, దండలు తేవద్దని ముందుగానే సూచించారు. పేద పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యా సామగ్రి తీసుకురావాలని పిలుపు ఇవ్వడంతో పలువురు నోట్ పుస్తకాలు, పెన్నులు తీసుకువచ్చి ఇచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పెతకంశెట్టి గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఆయిల్ సీడ్

... మిగతా 6వ పేజీలో

ట్రావెన్ కోర్ మహారాణికి పీవీజీ రాజు పురస్కారం



ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో సోమవారం పీవీజీ రాజు ఆధ్యాత్మిక పురస్కారం ట్రావెన్ కోర్ మహారాణి డాక్టర్ అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీబాయికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి డీవీఎస్ఎస్ సోమయాజులు, ఆంధ్ర సారస్వత పరిషత్ చైర్మన్ గజల్స్ శ్రీనివాస్ - వార్త మెయిన్ 3లో



వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రణవ్ గోపాల్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పార్టీ నేతలు పట్టాభి, నజీర్, కమిషనర్ విశ్వనాథన్

7న మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

- పరీక్షల ప్రోగ్రెస్ కార్డులు, ఆరోగ్య సంబంధిత పరీక్షలతో కూడిన కార్డులు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేయనున్న ఉపాధ్యాయులు
- పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచడమే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే నెల ఏడో తేదీన మెగా పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాలోని 595 ప్రాథమిక, ఉన్నత, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ సమావేశం నిర్వహిస్తారు. జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యేందుకు 14 పాఠశాలలను

... మిగతా 6వ పేజీలో

12 అంతస్థులు రైల్వే జోన్ భవనం

నిర్మాణ వ్యయం అంచనా రూ.154.82 కోట్లు

- ఓపెన్ ఏరియాలో పార్కింగ్
- 290 కార్లు, 645 ద్విచక్ర వాహనాలకు మార్కింగ్
- ఐదో అంతస్థులో జీఎం, డీజీఎం, ఏజీఎంల కార్యాలయాలు
- భవనం వెలుపల అభివృద్ధి పనులకు రూ.10.17 కోట్లు
- లాన్, ఇంటీరియర్, ఫర్నిషింగ్‌లకు రూ.23.5 కోట్లు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటుచేయనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రెండేళ్ల క్రితమే డిజైన్ తయారైంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2021 ధరల ప్రకారం 12 అంతస్థుల భవన నిర్మాణానికి రూ.154.82 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసింది. అనేక తర్జన భర్జనల అనంతరం జోనల్ కార్యాలయ భవన నిర్మాణాలకు రైల్వే శాఖ టెండర్లను ఆహ్వానించింది. ముడసర్లోవలో జీవీఎంసీ అప్పగించిన భూముల్లోనే జోనల్ కార్యాలయం నిర్మితం కానుంది.

రైల్వే జోన్ కార్యాలయాన్ని కార్పొరేట్ తరహాలో నిర్మించినా పర్యావరణానికి, పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మొత్తం 38.4 మీటర్ల ఎత్తున నిర్మించే భవనంలో 12 అంతస్థులు ఉంటాయి. అందులో రెండు బేస్‌మెంట్లు, ఒకటి గ్రౌండ్ ఫ్లోర్. రెండు బేస్‌మెంట్లను పూర్తిగా పార్కింగ్‌కు కేటాయించారు. భవనం చుట్టూ ఉండే ఓపెన్ ఏరియాలో కూడా వాహనాల పార్కింగ్‌కు అవకాశం కల్పించారు. మొత్తంగా చూసుకుంటే 290 కార్లు, 615 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు.

గ్రౌండ్ ఫ్లోర్: బిల్డప్ ఏరియా 2,702.83 చ.మీటర్లు. ఇందులో ప్రధాన ప్రవేశ ద్వారం, రియర్ లాబీ, ఆడిటోరియం, కంట్రోల్‌రూమ్, పురుషులకు, మహిళలకు వేర్వేరుగా గ్రీన్ రూమ్‌లు, కిచెన్, డైనింగ్, సెక్యూరిటీ వింగ్, స్టోర్స్, బ్యాక్ ఆఫీసు ఉంటాయి.

మొదటి అంతస్థు: బిల్డప్ ఏరియా 3,222.83 చ.మీ. ఇందులో కమర్షియల్ డిపార్టుమెంట్, వెల్ఫేర్ ఆఫీసు, సీపీఆర్‌ఓ విభాగం, జోనల్ ఆఫీసు ఉంటాయి.

రెండో అంతస్థు: బిల్డప్ ఏరియా 2,702.83 చ.మీ. ఇందులో ఎఫ్ఏఓ, సీఏఓ విభాగం, ఎస్ఎస్ఈ విభాగం, సేఫ్టీ డిపార్టుమెంట్, జోనల్ ఆఫీసు, జోనల్ కంట్రోల్ రూమ్, పీఆర్ఈఎం రూమ్ ఉంటాయి.



రైల్వే జోన్ భవనం నమూనా

మూడో అంతస్థు: బిల్డప్ ఏరియా 2,702.83 ఇందులో ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ రూమ్, స్టోర్ రూమ్, కంప్యూటర్ రిజర్వేషన్, కిచెన్ అండ్ డైనింగ్, టెలీ ఎక్స్ఛేంజ్ ఆఫీసు, జోనల్ కంట్రోల్‌రూమ్, స్ట్రాంగ్ రూమ్, ప్రీ కాన్ఫరెన్స్ రూమ్, సమావేశ మందిరం, ఐటీ విభాగం ఉంటాయి.

నాలుగో అంతస్థు: బిల్డప్ ఏరియా 2,702.83 చ.మీ. ఇందులో ఫైనాన్స్ డిపార్టుమెంట్, అకౌంట్స్, ఇంజనీరింగ్ విభాగాలు, లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ ఉంటాయి.

ఐదో అంతస్థు: బిల్డప్ ఏరియా 2,702.83 చ.మీ. ఇందులో ఆపరేషన్ డిపార్టుమెంట్, కిచెన్, డైనింగ్, స్టోర్, స్టాఫ్ రూమ్, జనరల్ మేనేజర్ ఆఫీసు, డీజీఎం ఆఫీసు, ఏడీజీఎం ఆఫీసు, మీటింగ్ రూమ్, సమావేశ మందిరం, జీఎం ఆఫీస్ స్టాఫ్, జీఎం యాంటీ రూమ్, సెక్రటరీ రూమ్ ఉంటాయి.



ఆరో అంతస్థు: బిల్డప్ ఏరియా 2,702.83 చ.మీ. ఇందులో ఆఫీస్ స్పేస్, టీ రూమ్, ఎస్ అండ్ టి విభాగం ఉంటాయి.

ఏడో అంతస్థు: 2,702.83 చ.మీ.

... మిగతా 6వ పేజీలో

గలీజు!

జీవీఎంసీకి లీజు మొత్తం కట్టని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వాహకులు

- ఏడాదికి రూ.1.2 కోట్లు లీజు
- బకాయి కట్టాలని జీవీఎంసీ ఒత్తిడి
- అయినా పట్టించుకోవడం లేదని ప్రచారం
- లీజు రద్దు చేసి వెనక్కి తీసుకోవాలని క్రీడా సంఘాలు డిమాండ్
- నగర పాలక సంస్థే నిర్వహించాలని సూచన



ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జీవీఎంసీకి చెందిన బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణపై వివాదం మొదలైంది. లీజు మొత్తాన్ని నిర్వహణదారులు సక్రమంగా చెల్లించనందున జీవీఎంసీ స్వాధీనం చేసుకుని స్వయంగా నిర్వహించాలని క్రీడా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. స్విమ్మింగ్‌పూల్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ భారీగా ఫీజులు నిర్ణయించడం, నిర్వహణలో నిబంధనలు పాటించకపోవడం అటు జీవీఎంసీకి ఇటు స్విమ్మింగ్‌కు వెళుతున్న వారికి నష్టం కలిగిస్తోందని ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు అందడంతో ఫైల్‌ను తెప్పించుకుని పరిశీలించాలని నిర్ణయించినట్టు తెలిసింది.

ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మూడు రకాల స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి. కాంప్లెక్స్ నిర్మాణం నుంచి నిర్వహణ బాధ్యతలు జీవీఎంసీయే చూస్తూ వచ్చింది. కరోనా సమయంలో పూర్తిగా మూసేశారు. తర్వాత రూ.2.5 కోట్లు వెచ్చించి ఆక్వా కాంప్లెక్స్‌లోని మూడు స్విమ్మింగ్‌పూల్స్‌ను ఆధునికీకరించారు. అత్యాధునిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు. పనులు పూర్తయిన తర్వాత ఆక్వా కాంప్లెక్స్‌ను జీవీఎంసీ నిర్వహించడానికి బదులుగా ప్రైవేటుకు అప్పగించాలని అప్పటి అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు కౌన్సిల్‌లో కూడా చర్చకు పెట్టారు. వైసీపీ నేతల అండదండలు, అప్పట్లో జీవీఎంసీలో ఉన్నతస్థానంలో పనిచేసిన అధికారుల సహకారంతో ప్రైవేటుపరం చేశారు. టీడీపీ, జనసేన, వామపక్ష కార్పొరేటర్లు వ్యతిరేకించినప్పటికీ కౌన్సిల్‌లో వైసీపీకి మెజారిటీ ఉండడంతో తీర్మానాన్ని ఆమోదించుకున్నారు. ఆక్వా కాంప్లెక్స్ నిర్వహణకు ఆసక్తి ఉన్నవారి నుంచి టెండర్లు ఆహ్వానించినప్పటికీ ముందుగా కుదుర్చుకున్న అవగాహన మేరకు బీఎస్ కెమికల్స్ దానిని దక్కించుకుంది. ఏడాదికి దాదాపు రూ.1.2 కోట్లు జీవీఎంసీకి చెల్లించేలా, కొన్ని నిబంధనలకు లోబడి ఒప్పందం చేసుకుంది. ఆక్వా కాంప్లెక్స్‌ను దక్కించుకుని ఏడాది కావొస్తున్నా

... మిగతా 6వ పేజీలో

దిష్టిబొమ్మలు!

- స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా 50 చోట్ల స్మార్ట్ పోల్స్ ఏర్పాటు
- ఒక్కో పోల్‌కు రూ.30 లక్షలు ఖర్చు
- ప్రారంభం నుంచీ నిర్వహణపై నిర్లక్ష్యం
- ప్రస్తుతం మూలకు చేరిన వైనం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నగరంలో ఏర్పాటుచేసిన స్మార్ట్ పోల్స్ దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయి. ప్రకృతి విపత్తులకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు ముందుగానే చేరవేసి, వారిని అప్రమత్తం చేసేందుకు స్మార్ట్ పోల్స్ ఏర్పాటుచేస్తున్నట్టు అప్పట్లో ప్రకటించారు. అంతేగాకుండా ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్‌ల సమాచారాన్ని కూడా ఇస్తామన్నారు. అయితే ఆది నుంచీ అధికారులు నిర్వహణపై నిర్లక్ష్యం వహించడంతో ప్రస్తుతం అవి ఎందుకూ పనికిరాకుండా పోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నగరాల్లో నివసించే ప్రజలకు ప్రపంచస్థాయి వసతులు, సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2015లో స్మార్ట్ సిటీ మిషన్‌కు శ్రీకారం చుట్టింది. తొలిదశలో దేశంలోని 20 నగరాలను ఎంపిక చేయగా అందులో విశాఖకు చోటుదక్కింది. దీంతో 2016లో నగరంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అనేక పనులను చేపట్టారు. అందులో భాగంగా సుమారు రూ.15 కోట్ల (ఒక్కో పోల్‌కు రూ.30 లక్షలు) వ్యయంతో 50 చోట్ల స్మార్ట్ పోల్స్‌ను ఏర్పాటుచేశారు. అంటే వీటిని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సిటీ ఆపరేషనల్ సెంటర్ (సీఓసీ)కు అనుసంధానం చేశారు. స్మార్ట్ పోల్‌పై వైఫై సదుపాయం ఏర్పాటుచేశారు. పోల్‌కు 200 మీటర్ల పరిధిలో ఉచితంగా వైఫైను ప్రజలు వినియోగించుకోవచ్చునని ప్రకటించారు. అలాగే తుఫాన్, భూకంపం వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు దానికి సంబంధించిన సమాచారాన్ని స్మార్ట్ పోల్‌కు ఏర్పాటుచేసిన పబ్లిక్ అలర్ట్ సిస్టమ్ ద్వారా ప్రజలకు చేరవేసి వారిని అప్రమత్తం చేసే వీలుంటుందని వివరించారు. స్మార్ట్‌పోల్‌కు అమర్చిన నాలుగు సీసీ కెమెరాలు నిరంతరం సీఓసీకి ఫుటేజీని పంపిస్తాయని, సీఓసీ నుంచి ఆయా కెమెరాలను ఆపరేట్ చేస్తూ కావాల్సిన వైపు తిప్పి, అవసరమైతే జూమ్ చేసి దృశ్యాలను పరిశీలించే అవకాశం ఉంటుందని చెప్పారు. నగరవాసులు ఏదైనా సమస్య లేదా ఆపదలో ఉన్నప్పుడు స్మార్ట్ పోల్ వద్దకు వెళ్లి పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ బాక్స్ ముందు నిలబడి మాట్లాడితే సీఓసీకి చేరి, సిబ్బంది తక్షణ సహాయచర్యలకు ఆదేశిస్తారని ప్రకటించారు. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఏస్థాయిలో ఉందనేది ఎప్పటికప్పుడు మైక్ ద్వారా ప్రకటిస్తారని, ఆ పరిధిలోని రోడ్లపై ట్రాఫిక్ పరిస్థితిని సీఓసీకి చేరవేయడంతోపాటు మైక్‌లో చెబుతారని గొప్పగా



పోల్‌పై వేలాడుతున్న మైకులు

... మిగతా 6వ పేజీలో

కార్తీక దీపోత్సవం



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నగరంలోని ఎం.వి.పి.కాలనీలో పవిత్ర కార్తీక దీపోత్సవం నిర్వహించారు. వేంకటేశ్వరుని పంచలోహ విగ్రహాలకు పూజాదికాలు నిర్వహించిన తరువాత మహిళతో కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన వాయిదా

ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం పర్యటన వాయిదా పడింది. ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ప్రారంభించేందుకు ఈనెల 29వ తేదీన ప్రధాని విశాఖ రావలసి ఉంది.



- వివరాలు మెయిన్ 3లో

మార్గశిర మాసోత్సవాలకు పక్కా ఏర్పాట్లు

డిసెంబరు 2 నుంచి 30 వరకూ నిర్వహణ

- రోజూ 3 వేల మందికి... గురువారం 5 వేల మందికి దర్శనాలు
- ఆనందపురం, మధురవాడల నుంచి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
- ప్రధాన రహదారి నుంచి రెండు క్యూలైన్లు
- పార్కింగ్‌కు ప్రత్యేక కేటాయింపులు
- 'ఆంధ్రజ్యోతి'తో శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం ఈఓ కె.శోభారాణి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వచ్చే నెల రెండో తేదీ నుంచి ప్రారంభమయ్యే మార్గశిర మాసోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శోభారాణి తెలిపారు. సుమారు లక్ష మందికిపైగా భక్తులు పాల్గొనే ఈ ఉత్సవాల నిర్వహణపై చర్చించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ ఇప్పటికే సమావేశమైందని వివరించారు. ఆమె సోమవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ ఉత్సవ ఏర్పాట్లు తెలిపారు.

ప్ర: ఎప్పటి నుంచి ఉత్సవాలు..?

జ: డిసెంబరు రెండో తేదీన ప్రారంభమై 30వ తేదీ వరకు మార్గశిర

... మిగతా 6వ పేజీలో

భీమిలి ఉత్సవ్ వాయిదా

భీమునిపట్నం,నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో వచ్చే నెలలో జరగాల్సిన భీమిలి ఉత్సవ్‌ను వాయిదా వేసినట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.డిసెంబరు 1న జరగాల్సిన ఉత్సవ్‌ను అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వాయిదా వేశామన్నారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

ఇళ్ల పట్టాలపై విచారణ జరపాలని ఫిర్యాదు

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డు మానం అంజనేయనగర్‌లో ఇళ్ల పట్టాలపై దర్యాప్తు చేయాలని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు ఆర్‌డీఓను కోరారు. సోమవారం ఆయన భీమిలిలో ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. మానం అంజనేయులు ఎమ్మెల్యేగా ఉన్నపుడు మధురవాడలో సర్వే నంబరు 125లో నగరంపాలెం, మల్లయ్యపాలెం గ్రామాల పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని తెలిపారు. అదే సమయంలో నగరానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా వారి పరిధిలోని మరికొందరికి పట్టాలు ఇచ్చారన్నారు. అప్పట్లో అక్కడ మౌలిక వసతులు లేకపోవడంతో చాలామంది ఇళ్లు నిర్మించుకోలేదని, ప్రస్తుతం అక్కడ కొంతమంది నకిలీ పట్టాలు సృష్టించి నిర్మాణాలు చేపడుతున్నారని చెప్పారు. దీనిపై విచారణ జరిపించాలని కోరారు.

రెండు వినతులు స్వీకరణ

భీమునిపట్నం,నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు రెండు వినతులు స్వీకరించారు. రెండు అర్జీలు ఇంజనీరింగ్ విభాగానికి చెందినవి కావడంతో ఆ శాఖాధికారులకు పంపించి, చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు జడ్సీ ప్రసన్న వాణి తెలిపారు.

నేటి నుంచి 'దేశ్‌కా ప్రకృతి పరీక్షాన్ అభియాన్'

కొమ్మాది, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజారోగ్యం దృష్ట్యా ఆయుర్వేద ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నుంచి వచ్చే నెల 25వ తేదీ వరకు దేశ్‌కా ప్రకృతి పరీక్షాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయుష్ విభాగం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ఉప సంచాలకురాలు డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయ్ తెలిపారు. సోమవారం ఆమె ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్రలో ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఆయుర్వేద వైద్యులు వైద్య శిబిరాలు, వీధి నాటకాలు, ర్యాలీలు, ఇతర కార్యక్రమాల ద్వారా ఆయుర్వేద వైద్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ర్యాలీ

మధురవాడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ళ పైడిరాజు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ నాయకులు ఏడో వార్డు పరిధిలోని కళానగర్ నుంచి నగరంపాలెం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చాలీచాలని స్థలం పేదలకు కేటాయించడంతో చాలామంది ఇళ్లు నిర్మించుకోలేకపోయారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఈ తప్పు పునరావృతం కాకుండా నగరంలోని పేదలందరికీ రెండు సెంట్లు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వి. సత్యనారాయణ, ఎంఎస్‌పాత్రుడు, గురునాయుడు, పి. వెంకటి తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యపై కేసు నమోదు

భీమునిపట్నం (రూరల్), నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మజ్జివలస గ్రామానికి చెందిన కాగితాల రాశి (24) ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 16న ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు గమనించి ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రిలో చేర్పించారు.అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 21న మృతి చెందింది. ఆమె మృతి వెనుక యువకుడి వేధింపులు ఉన్నాయని మృతురాలి తండ్రి సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ సుధాకర్ తెలిపిన వివరాలు మేరకు మజ్జివలస కాన్వెంటులో టీచర్‌గా పని చేస్తున్న రాశిని అదే గ్రామానికి చెందిన పిళ్లా రాజు తనను వివాహం చేసుకోవాలని కొంతకాలంగా వేధిస్తున్నాడు. ఎంత వారించినా వినకుండా వెంట పడుతుండడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో వ్యవసాయ పనుల కోసం ఉంచిన పురుగుల మందు తాగినట్టు మృతురాలి తండ్రి రాసయ్య ఫిర్యాదులో తెలిపాడు.



కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలం


నాటి మంత్రి గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేసిన శిలాఫలకం

ఆక్రమణలో స్థలం



ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురవుతోంది. కాంప్లెక్స్ నిర్మాణానికి ఇంత అనుకూలమైన స్థలం తగరపువలసలో మరెక్కడా లేదు. గతంలో ఇక్కడ వేసిన శిలా ఫలకం, సరిహద్దు రాళ్లు కనిపించడం లేదు. ప్రభుత్వం తక్షణమే కాంప్లెక్సు నిర్మాణం చేపట్టాలి.

సంకురుబోతు అప్పలనాయుడు, సీపీఎం నాయకుడు

తగరపువలసలో.. కలగానే ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణం

- 2016లో శంకుస్థాపన
- ఇప్పటివరకూ ముందుకు కదలని పనులు
- నిర్మాణంలో జాప్యంతో మంజూరైన రూ. 2 కోట్లు వెనక్కి

తగరపువలస, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తగరపువలసలో ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణం కలగానే మిగిలింది. వాణిజ్య పట్టణంగా పేరొందిన ఈ ప్రాంతంలో ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి గోస్తనీ నది సమీపంలో విజయనగరం రోడ్డులో ఎనిమిది ఎకరాలు కేటాయించారు. అప్పటి మంత్రి గంటా శ్రీనివాసరావు 2016 జూన్‌లో శంకుస్థాపన చేశారు. ఆర్‌టీసీ అధికారులకు నిర్మాణం కోసం స్థలాన్ని అప్పగించారు. ఆ సంస్థ ఇంజనీరింగ్ అధికారులు దీన్ని ఏవిధంగా నిర్మించాలో ప్లాన్ కూడా తయారు చేసి ఉన్నతాధికారుల నుంచి ఆమోదం పొందారు. ఏళ్ల తరబడి ఈ ప్రాంతీయులు ఆశలు పెట్టుకున్న కాంప్లెక్స్ నిర్మాణం పూర్తవుతుందని అంతా భావించారు. కానీ ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. నిర్మాణానికి మంజూరైన రెండు కోట్ల రూపాయలు మురిగిపోవడంతో పాటు ఇతర కార్యక్రమాలకు మళ్లించడం వల్ల పనులు నిలిచిపోయినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఈ స్థలంలో నాడు వేసిన శిలాఫలకం కూడా కనిపించడం లేదు. హద్దుల కోసం ఏర్పాటు చేసిన రాళ్లను కొంతమంది తొలగించడంతో ఈ సమీపంలో ఉన్నవారు ఈ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

అడుగడుగునా అడ్డంకులు

ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదించినప్పటి నుంచి అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఈ స్థలాన్ని అనుకుని అమ్మవారి గుడి ఉండడం వల్ల పక్క నుంచి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని కొంతమంది అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అంతేకాకుండా కేటాయించిన స్థలం గోస్తనీ నదికి సమీపంలో ఉండడం వల్ల నదిలో నీటి ఉధృతి పెరిగితే కాంప్లెక్సులోకి నీరు చేరుతుందని, స్థలాన్ని ఎత్తు చేయడానికి అదనపు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు కొత్త ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అదనపు నిధులకు ఆమోదం లభించే సమయంలో ప్రభుత్వం మారిపోయి వైసీపీ అధికారంలోకి రావడంతో కాంప్లెక్స్ నిర్మాణం ప్రతిపాదన అటకెక్కిపోయింది. వైసీపీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కాంప్లెక్సు నిర్మాణానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా.. కార్యరూపం దాల్చలేదు. నాటి నుంచి ఈ స్థలం నిరుపయోగంగా ఉంది. కూటమి పాలనలోనైనా ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పాలకులు స్పందించాలి



తగరపువలస ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణం తక్షణమే చేపట్టాలి. వేలాది మంది ప్రయాణికులు ఈ ప్రాంతం మీదుగా నిత్యం రాకపోకలు చేస్తుంటారు. ఇది మంచి వాణిజ్య కూడలి కూడా. కాంప్లెక్స్ నిర్మిస్తే మూడు జిల్లాలకు చెందిన బస్సులను ఈ ప్రాంతంలో నిలిపే అవకాశం ఉంది. ప్రయాణికులకు ఇది సదుపాయంగా ఉంటుంది.

మోర అప్పలరాజు, సీపీఐ నాయకుడు

కృష్ణాపురంలో అన్నసంతర్పణ

పద్మనాభం రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాపురంలో దుర్గాలమ్మ అమ్మవారి 14వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త మొకర అప్పలనాయుడు,సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు.టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కాళ్ల నగేశ్‌కుమార్ ప్రారంభించిన పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆనందపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23, 24 తేదీల్లో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో మండల కేంద్రానికి చెందిన ఇన్వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్ 19 విభాగంలో ప్రణయ్‌కుమార్ సిల్వర్ మెడల్, కె. పవన్‌కుమార్ బ్రాంజి మెడల్ సాధించారు.

మహిళా చట్టాలపై అవగాహన

పద్మనాభం రూరల్ నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలో ఏర్పాటు చేసిన జెండర్ రీసోర్స్ సెంటర్‌ను డీఆర్‌డీఏ పీడీ బి. లక్ష్మీపతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు ప్రతి గ్రామంలోనూ గ్రామైక్య సంఘాల ద్వారా ఆడ పిల్లల చదువు, బాల్య వివాహాల నిర్మూలన, గృహ హింస, మహిళలు, పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు తదితర చట్టాలపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కుమ్మరిపాలెం వీఆర్‌ఓ మృతి



భీమునిపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుమ్మరిపాలెం వీఆర్‌ఓ గుర్ల అప్పారావు (55) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గతంలో కాపులుప్పాడ వీఆర్‌ఓగా పనిచేసిన ఆయన రెండు నెలలు క్రితం కుమ్మరిపాలెం బదిలీపై వచ్చారు. చాలా కాలంగా అనారోగ్యం వల్ల సెలవులో ఉన్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల తహసీల్దార్ రామారావు, హెచ్‌డిటి శ్రీనుబాబు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

సాగర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) :రుషికొండలో ఉన్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ (టీసీఆర్ అండ్‌టీఎం) కార్యాలయంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సోమవారం రాష్ట్రస్థాయిలో చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలకు వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో గిరిజన విద్యార్థులు హాజరయ్యారు. చిత్రలేఖనం పోటీలకు ఏయూ ఫైన్ ఆర్ట్స్ విభాగం ఆచార్యులు సింహాచలం, వ్యాసరచన పోటీలకు ఏయూ డ్యాన్స్ విభాగం ఆచార్యులు ఎస్‌పీ రాధిక, వక్తృత్వ పోటీలకు డాక్టర్ జోగారావు, డీవీ మల్లికార్జున్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు మంగళవారం జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులు అందిస్తామని సంస్థ ఈడీ డాక్టర్ రాణిమంద తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

సింహాచలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువు తున్న విద్యార్థులకు నవయుగ సేవా సంఘం ప్రతినిధులు సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

రామాద్రి బీచ్ వ్యాపారుల ఆందోళన


నినాదాలు చేస్తున్న చిరు వ్యాపారులు

భీమునిపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రామాద్రి బీచ్ పార్క్ చిరు వ్యాపారులు తమకు న్యాయం చేయాలని సోమవారం ఆందోళన చేపట్టారు. పార్క్‌లో ఉన్న 50 దుకాణాలను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తొలగించిన విషయం తెలిసిందే. ఈమేరకు బాధితులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును నగరంలోని ఆయన నివాసం వద్ద కలిసి, తమ గోడు విన్నవించారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో సోమవారం రామాద్రి బీచ్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా వ్యాపారాలు చేసుకుంటున్న తమను ఆకస్మాత్తుగా ఖాళీ చేయించడం దారుణమన్నారు. పాలకులు న్యాయం చేయాలని కోరారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు


గరుడసేవ చేస్తున్న అర్చకులు

సింహాచలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి పలు ఆర్జిత సేవలను సోమవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతసేవలను పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేకవేదికపై అధిష్ఠింపజేసి, భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి, షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నారసింహ సహస్రనామావళి పఠిస్తూ తులసీ దళార్చన చేశారు. అలాగే గోవిందరాజస్వామిని రజిత గరుడ వాహనంపై ఉంచి భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. తరువాత అదే వేదికపై ఆర్జిత నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారికి మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

టీటీడీ ఆలయంలో పవిత్రోత్సవాలు


పూజలు చేస్తున్న వేద పండితులు

సాగర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రుషికొండలో ఉన్న శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా తొలుత దేవతలకు ఆహ్వానం పలుకుతూ పూజలు నిర్వహించారు. మంగళవారం పవిత్ర ప్రతిష్ఠ, 27న మధ్యాహ్నం 12 నుంచి 1 వరకు పవిత్ర సమర్పణ, 28న సాయంత్రం 6 నుంచి 8 వరకు పూర్ణాహుతి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీటీడీ ఆగమ అడ్వైజర్ వేణుగోపాల్ దీక్షితులు, ఏఈఓ జగన్మోహనాచార్యులు, సూపరింటెండెంట్ వెంకటరమణ, వేద పండితులు పాల్గొన్నారు.

28న అప్పన్న సన్నిధిలో వేద సదస్యం

సింహాచలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం పురస్కరించుకుని దేవదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈనెల 28న సింహగిరిపై అప్పన్న ఆలయ కల్యాణ మండపంలో వేద పండిత సదస్యం జరగనున్నట్టు ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ రోజు మధ్యాహ్నం 3 నుంచి 6 వరకు జరిగే ఈ కార్యక్రమంలో పలు ఆలయాలకు చెందిన 50 మంది వేద పండితులు పాల్గొనున్నట్టు చెప్పారు.

'వేతన బకాయిలు చెల్లించాలి'

భీమునిపట్నం,నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) :ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షురాలు మంగశ్రీ డిమాండ్ చేశారు. సోమవారం ఎంఈఓ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలకు రూ. ఆరువేల ఇస్తున్నారని, అది కూడా అయిదు నెలలుగా చెల్లించకపోవడంతో కార్మికులు కుటుంబాలతో పస్తులు ఉంటున్నారని చెప్పారు. తక్షణమే బకాయి వేతనాలు చెల్లించి, పనిముట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అప్పలరాజు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఆనందపురం : పాఠశాలల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు, వీఓఏలకు, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు మణి డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా భోజన పథకం మెనూ చార్జీలు పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు, ఎంపీడీవోకు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు.

గలీజు!

... 5వ పేజీ తరువాయి

లీజుదారుడు ఇంతవరకూ జీవీఎంసీకి పూర్తిస్థాయిలో డబ్బు చెల్లించలేదని సమాచారం. ఇప్పటికే ఆక్వా కాంప్లెక్స్‌ను లీజుకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న క్రీడా సంఘాలు, వామపక్ష పార్టీలు తాజా బకాయిలు నేపథ్యంలో లీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జీవీఎంసీకి ఆదాయం రాకపోగా, లీజుదారుడు మాత్రం భారీగా ఫీజులు నిర్ణయించి బాగా లబ్ధిపొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పైగా స్విమ్మింగ్‌పూల్స్ నిర్వహణకు 50 మంది సిబ్బందిని నియమించాలని ఒప్పందంలో నిబంధన విధించినప్పటికీ, లీజుదారుడు మాత్రం అరకొర సిబ్బందితోనే కాలం నెట్టుకొస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల స్విమ్మింగ్‌కు దిగిన వారికి చర్మసంబంధిత వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా లీజుపై అధికారులు కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకుంటే యువత,చిన్నారులకు అందుబాటు ఫీజులతో శిక్షణ లభించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఈ విషయం జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్ వద్ద ప్రస్తావించగా ఆక్వా స్పోర్ట్ కాంప్లెక్స్ నిర్వహణపై ఎలాంటి ఆరోపణలు లేవని కొట్టిపారేశారు. లీజు చెల్లిస్తున్నారని, గత మూడు నెలలకు సంబంధించిన లీజు మొత్తానికి నోటీసు తయారు చేసి పంపిస్తే, ఆ మొత్తాన్ని మాత్రమే కట్టాల్సి ఉంటుందన్నారు. నగర ప్రజలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్విమ్మింగ్‌ను అందుబాటులోకి తెచ్చామని, ఫీజులు కూడా మిగిలినచోట్లతో పోల్చితే తక్కువగానే ఉన్నాయన్నారు. నిర్వహణపై ఎప్పటికప్పుడు అధికారులతో తనిఖీ చేయిస్తున్నామని, ప్రమాణాలపరంగా లోపం లేదన్నారు. జీవీఎంసీ కూడా అంతే ఫీజులతో నిర్వహించాల్సి ఉంటుందని, నిర్వహణలో సాంకేతికంగా ఇబ్బందులు వచ్చే ప్రమాదం లేకపోలేదన్నారు. లీజుదారుడు ఒప్పందంలో పేర్కొన్న దానికి మించి ఫీజులు వసూలు చేసినా, లీజు సకాలంలో చెల్లించకపోయినా చర్యలు తీసుకోవడంలో రాజీపడే ప్రసక్తే ఉండదన్నారు.

భక్తులతో శివాలయాలు కిటకిట

భీమునిపట్నం/సింహాచలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం నాలుగో సోమవారం పురస్కరించుకుని నియోజకవర్గంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భీమిలి పట్టణంలోని భ్రమరాంబికా సహిత చోడేశ్వరాలయం, కాత్యాయిని సహిత భీమేశ్వరాలయం, బాలా త్రిపుర సుందరి సహిత చంద్రశేఖర ఆలయం, రిష్వన్ ఈశ్వరాలయాలకు తెల్లవారుజామున 5 గంటల నుంచే భక్తులు క్యూ కట్టారు. అలాగే 98వ వార్డులోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సింహగిరిపై ఉన్న ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


నమ్మివానిపేట వద్ద టిడ్కో ఇళ్ల సముదాయం

టిడ్కో ఇళ్ల కోసం ఎదురుచూపు

తగరపువలస, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నమ్మివానిపేట వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్లను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఈ ప్రాంతం జీవీఎంసీ రెండవ వార్డు పరిధిలో చేరిన తరువాత టిడ్కో ఇళ్ల కోసం అధికారులు ప్రకటన జారీ చేశారు. దీంతో చాలామంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు. లక్షలాది రూపాయలు డిపాజిట్లు కట్టారు. అధికారులు ఆరు బ్లాక్‌లుగా ఇళ్లు నిర్మించారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కొన్ని ఇళ్లకు ఈ సదుపాయాలు పూర్తయినా.. ఇంకొన్నిచోట్ల పూర్తికాకపోవడంతో లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించలేదు. అనంతరం టీడీపీ ప్రభుత్వం మారడం, ఆ తరువాత వచ్చిన వైసీపీ రెండేళ్ల క్రితం జగనన్న కాలనీలకు ఎంపిక చేసి, ఇళ్లు రాని కొంతమందిని టిడ్కో పథకంలో లబ్ధిదారులుగా చేర్చడం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి. అటువంటి వారికి ఇక్కడ నిర్మించిన ఇళ్లు కేటాయిస్తారా లేదా అన్నది సందేహంగా ఉంది. ఈ నేపథ్యంలో డిపాజిట్లు కట్టిన వారు ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తా

... 5వ పేజీ తరువాయి

కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, ఎన్‌టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఇతర పార్టీ నాయకులు ప్రణవ్ గోపాల్‌ను అభినందించారు. వీఎంఆర్‌డీఏ తరఫున కమిషనర్ విశ్వనాథన్ శుభాకాంక్షలు తెలిపారు.తనకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి లోకేశ్, పురపాలక శాఖా మంత్రి నారాయణ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ప్రణవ్‌గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలను అందుకునేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ప్రతిరోజూ కార్యాలయంలో అందుబాటులో ఉంటానన్నారు.

7న మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

... 5వ పేజీ తరువాయి

ఎంపిక చేశారు.విద్యార్థులకు ఈ ఏడాది ఇంతవరకూ నిర్వహించిన ఎఫ్‌ఏ-1,2 పరీక్షల మార్కుల కార్డు, ఆరోగ్య సంబంధిత పరీక్షల వివరాలతో కూడిన కార్డులు అందజేస్తారు. విద్యార్థి చదువుపై తల్లిదండ్రులతో సంబంధిత టీచర్ చర్చిస్తారు. తరువాత విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో సమావేశం నిర్వహించి పాఠశాలకు పలు ఇతోధికంగా సాయంచేసిన వ్యక్తులకు సన్మానిస్తారు. పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచడం ఈ మెగా పేరెంట్, టీచర్ సమావేశాల ప్రధాన ఉద్దేశమని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను సమాజానికి అందించడం, పాఠశాలకు అవసరమైన వసతుల కల్పనలో ప్రజల చేయూత, తదితర అంశాల కోసం సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో జరగనున్న సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

రైల్వే జోన్ భవనం 12 అంతస్థులు

... 5వ పేజీ తరువాయి

ఇందులో డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సెక్రటరీ, ఏజీఎం, మీటింగ్ రూమ్, ఎస్‌డీజీఎం రూమ్, పాంట్రీ, మెడికల్ రూమ్ ఉంటాయి.

ఎనిమిదో అంతస్థు: బిల్టప్ ఏరియా 2,702.83 చ.మీ. ఇందులో పర్సనల్ డిపార్టుమెంట్, కిచెన్, క్యాంటీన్, ఎగ్జిక్యూటివ్ డైనింగ్, స్టోర్స్ ఉంటాయి.

తొమ్మిదో అంతస్థు: బిల్టప్ ఏరియా 2,702.83 చ.మీ. ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగాలు, సమావేశ మందిరం, ప్రి కాన్ఫరెన్స్ హాలు ఉంటాయి.

- నాలుగు లిఫ్టులు. ఒక్కో దాంట్లో 13 మంది వెళ్లొచ్చు.
- స్టెయిర్ కేసులు 2

నిర్మాణ వ్యయం

కింద బేస్‌మెంట్‌కు రూ.13.53 కోట్లు, అప్పర్ బేస్‌మెంట్‌కు రూ.13.45 కోట్లు, గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ7.32 కోట్లు, మొదటి అంతస్థుకు రూ.8.73 కోట్లు, ఆ తరువాత ప్రతి అంతస్థుకు రూ.7.32 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు.

భవనం వెలుపల అభివృద్ధి పనులకు రూ.10.17 కోట్లు, సీసీ టీవీ కెమెరాలు, లాన్, ఇంటీరియన్, ఫర్నిషింగ్‌లకు రూ.23.5 కోట్లు అవుతాయని అంచనా వేశారు. మొత్తంగా కలిపి రూ.154.82 కోట్లు వ్యయం అవుతుందని లెక్క తేల్చారు.

మార్గశిర మాసోత్సవాలకు పక్కా ఏర్పాట్లు

... 5వ పేజీ తరువాయి

మాసోత్సవాలు నిర్వహిస్తాం. కనకమహాలక్ష్మికి గురువారం ప్రీతిపాత్రం కావడంతో ఆ రోజున ప్రత్యేక పూజలు ఉంటాయి.

ప్ర: ఎంతమంది వస్తారని అంచనా?

జ: ప్రతి రోజూ 3 వేల మంది, గురువారాల్లో 5 వేల మంది వరకు వస్తారని అంచనా వేసి ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా క్యూలైన్లు పెడుతున్నాం. దేవస్థానం తరఫున ప్రధాని రహదారి నుంచి అమ్మవారి ఆలయం వరకూ రెండు లైన్లు ఉంటాయి. ప్రధాన రహదారిపై పోలీసుల సూచన మేరకు మరిన్ని లైన్లు పెడతాం. ఏ క్యూలైన్ అయినా తప్పనిసరిగా నీడ ఉండాలని, భక్తులు ఎండలో నిల్చోకూడదని కలెక్టర్ సూచించారు. ఆ మేరకు పెండాళ్లు వేస్తున్నాం.

ప్ర: ప్రత్యేక పూజలు ఏమిటి..?

జ: ప్రతి గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయి. ఇక డిసెంబరు 22న చతుర్వేద సభ, అర్చక సదస్సు నిర్వహిస్తున్నాం. 23న నాదస్వర కచేరి, 26న సహస్ర ఘటాభిషేకం, మహా అన్నదానం ఉంటాయి. 28వ తేదీన జగదాంబ సెంటర్‌లోని అంబికా బాగ్ నుంచి ఆలయం వరకు రథయాత్ర ఉంటుంది. 2వ తేదీ అర్ధరాత్రి 12.01 గంటలకు మొదటి పూజ. పంచామృత సేవ చేసి దర్శనాలు ప్రారంభిస్తాం.

ప్ర: అన్నదానం ఎంత మందికి?

జ: ప్రతిరోజూ అన్నదానం ఉంటుంది. మార్గశిర ఉత్సవాల్లో రోజుకు 2 వేల మందికి, మహా అన్నదానం రోజున 20 వేల మందికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ప్ర: వాహనాలకు పార్కింగ్ ఎక్కడ?

జ: మున్సిపల్ స్టేడియం, విక్టోరియా ఆస్పత్రి ఆవరణ, కొత్తరోడ్డు ఆర్చి గేటు వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించాం. ఆర్టీసీ బస్సులు ఉచితంగా నడపడానికి దాతలు సాయం చేస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి భక్తులు ఉచితంగా రావచ్చు. ఈసారి ఆనందపురం, మధురవాడల నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ప్ర: సేవలకు టిక్కెట్ ధరలు?

జ: గురువారం రోజు నిర్వహించే పంచామృత సేవకు రూ.7,500, సాధారణ రోజుల్లో అయితే రూ.2,500 టిక్కెట్ పెట్టాం. ఒక టిక్కెట్‌పై దంపతులు, చిన్నపిల్లలు ఇద్దరు పాల్గొనవచ్చు. ఉదయం 5 నుంచి 6 గంటలు, 11.30 12 గంటలు, సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య ఈ సేవ ఉంటుంది.

ప్ర: దర్శనాలకు టిక్కెట్లు?

జ: ధర్మ దర్శనం ఉచితంగా చేసుకోవచ్చు. విశిష్ట దర్శనం రూ.500, ప్రత్యేక దర్శనం రూ.200, శీఘ్ర దర్శనం రూ.100 టిక్కెట్లు పెట్టాం. వీటికి రీడింగ్ రూమ్ వద్ద టిక్కెట్లు ఇస్తారు.


దిష్టిబొమ్మలు!

... 5వ పేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. వీటిని ఏర్పాటుచేసిన తర్వాత నామమాత్రంగా మైక్ అనౌన్స్‌మెంట్, సీసీ కెమెరాలు పనిచేశాయి తప్పితే వాటివల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లభించలేదు. 2020లో ఎల్‌జీ పాలీమర్స్ ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రాంతంలోనే నాలుగు స్మార్ట్ పోల్స్ ఉన్నప్పటికీ వాటి నుంచి ముందస్తు సమాచారంగానీ, గాలిలో విషవాయువులు కలిసిపోయాయనిగానీ అనౌన్స్ చేయకపోవడం వాటి పనితీరుకు అద్దం పట్టింది. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుచేసిన కొన్ని ప్రాంతాల్లో మొక్కలు పెరిగిపోవడంతో అవి కనిపించడం లేదు. వీటి నిర్వహణపై అధికారులు దృష్టి సారించకపోవడంతో తుప్పుపట్టేశాయి. వాటికి ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదు. కొన్ని కిందికి వేలాడుతున్నాయి. ఉన్నతాశయంతో ఏర్పాటుచేసిన స్మార్ట్ పోల్స్ ప్రస్తుతం నిరుపయోగంగా మారడంతో నగరవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా వీటి నిర్వహణపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు.



86వ వార్డు మాతృశ్రీ నగర్‌లో చందనంతో అలంకరించిన శివలింగం



స్టీల్‌ప్లాంటులోని శివాలయంలో అర్ధనారీశ్వర అలంకరణలో శివలింగం



పాత అగనంపూడి లింగాల తిరుగుడి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కణితి ఉమామార్కండేశ్వర ఆలయంలోని లింగాన్ని నాగాభరణంతో అలంకరించిన దృశ్యం

శివోహం..

కార్తీక మాస ఆఖరి సోమవారం

భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

గాజువాక/ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాస ఆఖరి సోమవారం పలు ప్రాంతాల్లోని శివాలయాలన్నీ సర్వేశ్వరుని నామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచే ఆయా ప్రాంతాల్లోని శివాలయాల వద్ద భక్తులు బారులుతీరారు. మధ్యాహ్నం కొన్ని ఆలయాల వద్ద అన్న సమారాధనలు చేపట్టారు. ఇందులో భాగంగా గాజువాక సనత్‌నగర్‌లోని ఏకాంబరేశ్వర ఆలయంలో సామూహిక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవదాయశాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. స్టీల్‌ప్లాంట్ శివాలయ దర్శనకు భక్తులకు యాజమాన్యం ప్రత్యేక అనుమతి ఇవ్వడంతో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు, అభిషేకాలు జరిపారు. అలాగే అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ఈవో అల్లు జగన్నాథరావు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. కణితి శివాలయంలో జరిగిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొనడంతో పాటు అన్న సమరాధను ప్రారంభించారు.

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 86వ వార్డు మాతృశ్రీనగర్ కాశీ అన్నపూర్ణాదేవి సమేత విశ్వేశ్వరాలయంలో ఆలయ ధర్మకర్త దామా సుబ్బారావు, దమయంతిల ఆధ్వర్యంలో చందనరూపుడిగా శివలింగాన్ని అలంకరించి పూజలు,హోమాలు జరిపారు. 87వ వార్డు కణితి పద్మశాలి వీధిలో శ్రీఉమామార్కండేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పంచామృతాభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్.సత్యం, ఉమ, కె.పెంటారావు, కె.ఈశ్వరరావు, తదితరులు ఏర్పాట్లు చేశారు. 87వ వార్డు వడ్లపూడి శ్రీసీతారామలింగేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మసూత్ర శివలింగం వద్ద సామూహిక పూజలు, దీపారాధనలు చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, ఆలయ కమిటీ సభ్యులు తాతనాయుడు, గోవింద్, రాము, కృష్ణ, గోవింద రాజులు, తదితరులు పూజాది కార్యక్రమాలను చేపట్టారు.

ఆటోనగర్: గ్రేటర్ 70వ వార్డు ఆటోనగర్ శివాలయంలోని స్ఫటిక శివలింగానికి పాలు, పెరుగు, పంచదార, సుగంధ ద్రవ్యాలు, విభూది, చందనాలతో అభిషేకాలు, బిల్వపత్రార్చనలు చేశారు. పలువురు భక్తులు సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. చట్టివానిపాలెంలోని శ్రీబాలాత్రిపురసుందరి అమృతలింగేశ్వరస్వామి దేవాలయంలోని స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

పెదగంట్యాడ: కార్తీక ఆఖరి సోమవారం ఇక్కడి బాలచెరువు రోడ్డులోని ఉమారామలింగేశ్వరాలయం, దుర్గవానిపాలెం గౌరీ పరమేశ్వరురాలయం, ప్రియదర్శిని కాలనీలోని శివాలయం, వికాస్‌నగర్, వెంకన్నపాలెం, నెల్లిముక్కు, నడుపూరుల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శివలింగాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. సాయంత్రం ఆకాశదీపాలు వెలిగించారు.

అగనంపూడి: ఇక్కడి పెదమడక ఉమామహేశ్వర ఆలయం, పాత అగనంపూడి లింగాల తిరుగుడి, కర్రివానిపాలెం శివాలయం, జాబిలి హిల్స్‌లోని ఉమారామలింగేశ్వరస్వామి, పాతదానబోయినపాలెం శివాలయాలకు భక్తులు విచ్చేసి పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం మహిళలు, యువతులు దీపారాధనలో పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్‌లోని కాశీవిశ్వేశ్వరాలయం, అక్కిరెడ్డిపాలెం శివాలయం, తుంగ్లాంలోని విజయరాఘవస్వామి ఆలయాల్లో జరిగిన పూజలు, అభిషేకాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాశీవిశ్వేశ్వరాలయంలోని ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపాలు వెలిగించారు.

'హైందవ శంఖారావం' కరపత్రాలు ఆవిష్కరణ

అగనంపూడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జనవరి ఐదున విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు కోరారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం స్థానిక సీడబ్ల్యూసీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి విముక్తి చేసి స్వయం ప్రతిపాది కలిగిన ధార్మిక వ్యవస్థగా ఏర్పాటు చేసేందుకు గాను వీహెచ్‌పీ జాతీయ స్థాయి ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు మహేశ్‌రెడ్డి, రమణ, బి.సత్యనారాయణ, కె.అప్పారావు, కె.తాతారావు, బి.అప్పారావు, బాబ్జీ, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేతకు చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అగనంపూడి, నవంబరు 25: ఫార్మాసిటీ పునరావాస కాలనీలో వీధి కుక్కల పట్టివేతకు జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. పానకాలయ్యపేటకు చెందిన మూడేళ్ల యక్షితపై రెండు వీధి కుక్కలు దాడి చేసి దారుణంగా గాయపరిచిన సంగతి తెలిసిందే. దీంతో పారిశ్రామిక ప్రాంతంలో వీధి కుక్కల విజృంభణపై 'బెంబేతెత్తిస్తున్న గ్రామ సింహాలు' శీర్షికతో పేరట సోమవారం 'ఆంధ్రజోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి, ఉదయం నుంచే కుక్కల పట్టివేతకు చర్యలు చేపట్టారు. వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీతారామయ్య, సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో సిబ్బంది సుమారు ఇరవై కుక్కలను వలతో బంధించి వ్యాన్‌లో తరలించారు. మరో రెండు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి వీధి కుక్కలను పూర్తి స్థాయిలో పట్టుకుంటామని సీతరామయ్య తెలిపారు. కాగా వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న యక్షిత ఆరోగ్యం కాస్తా మెరుగుపడినట్టు తల్లిదండ్రులు తెలిపారు.



వీధి కుక్కను పట్టుకుని వ్యాన్ ఎక్కిస్తున్న దృశ్యం

జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదు

ఉక్కు కార్మిక సంఘాల నాయకులు

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడం సరికాదని, దీనిపై యాజమాన్యం నిర్లక్ష్య ధోరణిని విడనాడి తక్షణమే జీతాలు చెల్లించాలని ఉక్కు డైరెక్టర్ (ఫైనాన్స్) గణేశ్‌ను ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు కోరారు. సోమవారం పరిపాలన భవనంలో డైరెక్టర్‌తో నాయకులు సమావేశమయ్యారు. జీతాలు సకాలంలో అందకపోవడంతో ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు ఎందుకు ఇవ్వడం లేదో స్పష్టతనివ్వాలని, కావాలనే ఉద్యోగులు, కార్మికులను ఇక్కట్లకు గురిచేయడం భావ్యం కాదన్నారు. జీతాల విషయంలో నిర్లక్ష్యాన్ని వీడకపోతే భారీ స్థాయిలో ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, జె.రామకృష్ణ, యు.రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలంటూ 'పల్లా'కు వినతి

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాలనీకి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు గృహ సముదాయం నిర్మించి కాలనీ ప్రజలను ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును సోమవారి హరిజన జగ్గయ్యపాలెం కాలనీ నాయకులు కలసి వినతిపత్రం అందజేశారు. అలాగే ఇక్కడి శ్మశానానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని గతంలో ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌కు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు నిర్మాణం చేపట్టకపోవడంతో పలువురు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లాను కలిసిన వారిలో నాయకులు అలమండ రాజు, రామాంజనేయులు, ఈశ్వరరావు, సన్యాసిరావు, నగేశ్, ప్రకాశ్, తదితరులు కోరారు.

సినర్జీస్ కంపెనీకి ప్రొడక్షన్ ర్యాంప్ అవార్డు

కూర్మన్నపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): దువ్వాడలోని వీఎస్‌ఈజెడ్ సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీకి సినర్జీస్‌కు ప్రొడక్షన్ ర్యాంప్ అవార్డు-2024 లభించింది. గుజరాత్ రాష్ట్రం హలోల్ నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో సినర్జీస్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ డి.రమేశ్‌బాబు పాల్గొని ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సినర్జీస్ ఎండీ నయన్ చీరాల మాట్లాడుతూ అల్లోయ్ వీల్స్ ఉత్పత్తి నుంచి పంపిణీ వరు అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటించడం వల్లే తమకు ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు.



లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న లెనిన్‌బాబు

తెలుగు ప్రాచుర్యానికి చర్యలు చేపట్టాలని లోకేశ్‌కు వినతి

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారి చరిత్ర, సంప్రదాయాలు ప్రపంచానికి తెలిసేలా విద్యా విధానంలో తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు సోమవారం అమరావతిలో టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు వినతిపత్రం అందజేశారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వ కార్యకలాపాల్లో తెలుగును ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు రాజ్యాంగ దినోత్సవం

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఏడు గంటలకు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధ్యక్ష, కార్యదర్శులు బొండ తౌడన్న, బయ్యే మల్లయ్యలు తెలిపారు.

ఆకాశ దీపోత్సవంలో ఎంపీ దంపతులు

కూర్మన్నపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 88వ వార్డు పరిధి వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీ శ్రీవారి ఆలయంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఆకాశ దీపోత్సవంలో ఎంపీ ఎం.శ్రీభరత్, తేజస్విని దంపతులు పాల్గొన్నారు. వారికి వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ బండి సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పూజలు అనంతరం దంపతులిద్దరూ ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్లు వీవీ కృష్ణారావు, చిన్న సురేశ్, మల్లికార్జున, శ్రీను, పొన్నగంటి మురళీమోహన్, రామారావు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



దీపం వెలిగిస్తున్న ఎంపీ శ్రీభరత్, తేజస్విని దంపతులు

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

అగనంపూడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి అండర్-14 బాలుర విభాగం క్రికెట్ పోటీల జట్టుకు స్థానిక ఏబీఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కోనేటి కిరణ్‌చంద్ర ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో కిరణ్‌చంద్ర మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం కిరణ్‌చంద్రను పాఠశాల వ్యవస్థాపకులు పీఎం కొండయ్య, హెచ్‌ఎం పద్మజ, డైరెక్టర్ దీపక్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



కిరణ్ చంద్ర

పీజీఆర్‌ఎస్‌కు 12 వినతులు

గాజువాక, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమానికి 12 వినతులు వచ్చాయి. పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని, వీధి లైట్లు వేయాలని, వీధుల్లోని గోతులను పూడ్చాలని పలువురు అర్జీలు అందజేశారు. అలాగే పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ సీఐటీయూ కార్మిక నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జెడ్సీ శేషాద్రి ఆదేశించారు.

ఘనంగా కార్తీక సోమవారం పూజలు

గోపాలపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్తీక సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారు జాము నుంచి ఆలయాల్లో పూజలు ప్రారంభం కావడంతో భక్తులు బారులు తీరారు. స్థానిక చంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భీమేశ్వరాలయం, కొత్తపాలెం ఉమా నాగలింగేశ్వరాలయం, ఎంఈఎస్ పంపుహౌస్ వద్ద గల చంద్రశేఖరాలయం, ఆర్‌ఆర్ వెంకటాపురం, గణపతినగర్, చంద్రనగర్, ఆదర్శనగర్, శ్రీరామ్‌నగర్, నందమూరినగర్, నరవ శివాలయాల్లో పూజలు జరిగాయి.

వేపగుంటలో...

వేపగుంట: కృష్ణానగర్ గుడివీధి దుర్గా మల్లేశరాలయం, రవినగర్ ఉమాశంకర్‌ఆలయం, వేపగుంట శివాలయం, ప్రహ్లాదపురం శివాలయంలో ఉదయం నుంచి శివుని అభిషేకాలు, అర్చనలు చేశారు.

ఎన్ఏడీ జంక్షన్: గణేష్‌నగర్ ఉమా విశ్వేశ్వర కుమార్ స్వామి, లక్ష్మీనగర్ ఎఫ్‌బ్లాక్ ఉమాశంకర గణపతి ఆలయం, సీతారామరాజునగర్ పార్వతీ చంద్రమౌళీశ్వరాలయంలో శివుని అర్చనలు చేశారు. కాకానీనగర్ శివాలయాల్లో అభిషేకాలు జరిగాయి.



నరవలో ఉమానాగలంగేశ్వరుడు, చంద్రనగర్ ఆలయంలో భక్తుల పూజలు

పెందుర్తిలో...

పెందుర్తి: శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. సరిపల్లి స్వయంభు శివాలయంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పూజలు చేశారు. పినగాడిచోడేశ్వర శివాలయాన్ని దర్శించుకున్న అనంతరం బయిలపూడి హరగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనను ప్రారంభించారు. పాత పెందుర్తి, ప్రశాంతి నగర్, శ్రమశక్తినగర్, రత్నగిరినగర్, సుజాతనగర్‌ఆలయాల్లో ప్రత్యేక పూజలు కార్తీక దీపారాధన చేశారు.

వుడా కాలనీలో కోటి దీపారాధన

మల్కాపురం: ఎంబజీ వుడా కాలనీ హరిహరక్షేత్రంలో సోమవారం కోటి కార్తీక దీపారాధన చేశారు. ఎమ్మెల్యే గణబాబు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ స్వామిని దర్శించుకున్నారు. వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ, పద్మావతి అమ్మవార్ల విగ్రహాలను ఊరేగించారు. మహిళలకు ఒత్తులు పంపిణీ చేసి, దీపారాధన ప్రారంభించారు. కార్యక్రమంలో రెండువేల మంది పాల్గొన్నారు.



వుడాకాలనీలో కోటి దీపారాధనకు హాజరైన మహిళలు



పినగాడిలో అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

సమస్యల్లేకుండా వ్యాపారాలు చేసుకోండి

» ఫుట్‌పాత్ వ్యాపారులతో ఎమ్మెల్యే గణబాబు



శ్రీహరిపురం షాపింగ్ కాంప్లెక్స్‌లో బావిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జింక్ గేటు సమీపంలో ఫుట్‌పాత్ వ్యాపారుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దుకాణం పెట్టుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) స్పష్టం చేశారు. ఫుట్‌పాత్ వ్యాపారులతో జింక్ గేటు వద్ద ఆయన సోమవారం సమావేశమయ్యారు. రోడ్డుపైకి దుకాణాలు కాకుండా ఫుట్‌పాత్‌లపైనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. గాజువాక ట్రాఫిక్ సీఐ, ఎస్ఐలతో మాట్లాడి, ఇబ్బందులు పెట్టకుండా చూస్తానన్నారు. హిమాచల్‌నగర్ మార్కెట్ వ్యాపారులుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. త్వరలోనే శ్వాశత మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం శ్రీహరిపురం కూరగాయల వ్యాపారులు, షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాల యజమానులకు మధ్య నిత్యం పార్కింగ్ విషయంలో జరుగుతున్న గొడవను పరిష్కరించారు. మార్కెట్‌లో ఉన్న బావిని మూసివేసి, ఆ స్థలాన్ని వినియోగంలోకి తేవాలన్నారు. ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని, వృథాగా మారిన హాకర్స్ జోన్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న దుకాణలను వేలం వేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట జోనల్ కమిషనర్ రాము, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో కోరమాండల్ ఉద్యోగుల నిరసన

మల్కాపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కోరమాండల్ ఎరువుల కర్మాగారం ఉద్యోగులు నల్లమాస్కులు ధరించి, ఎర్ర జెండాలను పట్టుకొని సోమవారం విధులకు హాజరయ్యారు. వేతన ఒప్పందానికి సంబంధించి జూన్ 30న చార్ట్ ఆఫ్ డిమాండ్స్‌ను ఇచ్చామని, దీనికి యజమాన్యం జవాబు ఇవ్వకపోవడంతో సెప్టెంబరులో వారం రోజులు ప్లాంట్‌లో భోజనాలను మానేశామని, నవంబరు ఒకటో తేదీ నుంచి నూతన వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంతో నల్లమాస్కులు ధరించి నిరసన తెలుపుతున్నామన్నారు. సమస్య పరిష్కరించే వరకు ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గజపతిరావు, శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.



నల్ల మాస్కులతో విధులకు వెళ్తున్న ఉద్యోగులు

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ విజేత విశాఖ బాలికల జట్టు

మదనపల్లె, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అండర్-17 రాష్ట్ర స్కూల్స్ గేమ్స్ నెట్‌బాల్ విజేతగా విశాఖపట్నం బాలికల జట్టు నిలిచింది. అన్నమయ్య జిల్లా సీటీఎం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ పోటీలు సోమవారంతో ముగిశాయని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వసంత తెలిపారు. విజేత జట్లకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన బాలికలు డిసెంబరులో పంజాబ్‌లో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



విశాఖ బాలికలకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

సినిమా గైడ్

- **కంగువా:** సంగం, జగదాంబ, మెలోడి, శ్రీరామ, కామేశ్వరి, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం) కన్య కాంప్లెక్స్ (గాజువాక)
- **మట్కా:** శరత్, శారద, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్-3 (గాజువాక)
- **అపుడో, ఇప్పుడో, ఎప్పుడో:** లిఖిత (శ్రీహరిపురం)
- **క:** జగదాంబ, సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **లక్కీ భాస్కర్:** శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **అమరన్:** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్, నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **బఘీర:** వెంకటేశ్వర, శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ)
- **దేవర:** రమాదేవి, తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 56, టమాటా 36, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 42, బెండకాయలు 34, పచ్చిమిర్చి 32, కాకరకాయలు 34, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 38, క్యాబేజీ 34, క్యారెట్ 76, దొండకాయలు 34, బంగాళదుంపలు 40, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది)50, మునక్కాడలు (కిలో) 80, బరబాటి 32, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34, దోసకాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్(పెన్సిల్) 60, పొటల్స్ 46, కీరదోస 28, క్యాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడదుంపలు 34, కంద 60, దేముడుచిక్కుడు 60, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, బూడిద గుమ్మడికాయ 30, మామిడికాయలు 100, క్రపెండలం 45, మామిడి అల్లం 60, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

శారదాపీఠంలో రుద్రాభిషేకం

పెందుర్తి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): చినముషిడివాడ శారదాపీఠంలో కార్తీక సోమవారం సందర్భంగా రుద్రాభిషేకం చేశారు. చంద్రమౌళీశ్వరుని ఆలయ సన్నిధిలో మహా మృత్యుంజయ హోమం, అభిషేకాలు నిర్వహించారు, పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర పాల్గొన్నారు.



పూర్ణాహుతిలో పాల్గొన్న పీఠాధిపతులు

పోర్టు మెడికల్ బుక్‌కు దరఖాస్తు చేసుకోండి

మల్కాపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పోర్టు పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, జీవిత కాల మెడికల్ బుక్ పొందాలనుకొనే వారు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆస్పత్రి బుక్ లేని వారికి ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు.

సెల్ఫ్ డిఫెన్స్‌పై విద్యార్థినులకు అవగాహన

గోపాలపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక బెహరా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ బి.తరుణ్ మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మరక్షణ మెలకువలు నేర్చుకోవడం ఎంతో అవసరమని, ప్రతి విద్యా సంస్థలో బాలికలకు ఈ తరహా తరగతులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పీవీజీ చారిటబుల్ ట్రస్ట్, వెంకట్ సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ సెంటర్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు మెలకువలు నేర్పుతున్న దృశ్యం

లబ్ధిదారులతో పోస్టల్ ఖాతాలు తెరిపించండి

పెందుర్తి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో పోస్టల్ ఖాతాలు తెరిపించాలని విశాఖ డివిజన్ పోస్టల్ డిప్యూటీ సూపరింటెండెంట్ కోమల్‌కుమార్ పేర్కొన్నారు. పెందుర్తి సబ్‌పోస్టాఫీసులో సోమవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల ఫలాలు పోస్టాఫీసులో అమలుచేయనున్నానరన్నారు. సిబ్బంది ప్రచారం చేసి, పొదుపు ఖాతాలు పెంచాలన్నారు. తిరుపతిరావు, అచ్చిబాబు పాల్గొన్నారు.

సత్యసాయి ఆలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సుజాతనగర్‌లోని సత్యసాయి భజనమండలి నిర్మించిన ఆనందసాయి కేంద్రం అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆ కేంద్రాన్ని సందర్శించారు. రక్షణ గోడ నిర్మించాలని సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. మండలి గౌరవాధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కార్పొరేటర్ సేనాపతి వసంతశంకరరావు, జగన్మోహనపాత్రుడు, మధు తదితరులు పాల్గొన్నారు.

సుసర్లకాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ఎన్ఏడీ జంక్షన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 90వ వార్డు సుసర్ల కాలనీ డబుల్ రోడ్డుకు ఇరువైపులా కాలువల నిర్మాణానికి కార్పొరేటర్ బొమ్మిడి రమణ సోమవారం శంకుస్థాపన చేశారు. వంశీ సూపర్ మార్కెట్ నుంచి వంటిల్లు వరకు రూ.52.20లక్షలతో కాలువ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యే గణబాబు స్పందించి, నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో ఏఈ వెంకటలక్ష్మి, రామకృష్ణ, అజయ్, నాగేంద్రకుమార్, భరత్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 3 వినతులు

వేపగుంట నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు వినతులు అందాయి. విమాన్‌నగర్‌లో అక్రమ నిర్మాణం తొలగించాలని, పాపయ్యరాజుపాలెంలో అక్రమ నిర్మాణం అడ్డుకోవాలని, పెందుర్తిలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరారు. జెడ్సీ కె.హైమావతి వినతులు స్వీకరించారు.

ప్రతి విద్యార్థికి లక్ష్యం, ప్రణాళిక ముఖ్యం



మాట్లాడుతున్న సతీశ్‌కుమార్

కంచరపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలని అదాని గంగవరం పోర్టు డీజీఎం కె. సతీష్‌కుమార్ పేర్కొన్నారు. కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఈ నెల 18 నుంచి వారం రోజులు పాటు ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులుకు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపు ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన సతీష్‌కుమార్ మాట్లాడుతూ వర్క్‌షాపులో అధ్యయనం చేసిన అంశాలను అభ్యాసం చేయడం ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పక్కా ప్రణాళికతో కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా. కె.నారాయణరావు మాట్లాడుతూ వర్క్‌షాపు ఏర్పాటు ఉద్దేశం, ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ విభాగాధిపతి కేడీవీ నరసింహారావు, ట్రైనర్ టి.రవిచంద్రన్, కె.మహేష్, పి.కిశోర్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుషికొండ ప్యాలెస్‌ను మ్యూజియంగా మార్చాలి

» ఎమ్మెల్యేకు బుద్ధిస్ట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సీతమ్మధార, నవంబరు 25 : రుషికొండ ప్యాలస్‌ను మ్యూజియంగా మార్చాలనిబుద్ధిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.సీతమ్మధారలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును అసోసియేషన్ ప్రతినిధులు వెళ్లి వినతిపత్రం సమర్పించారు. బుద్ధిస్ట్ ప్రాంతంగా ప్రాచుర్యం పొందిన ఆ ప్రాంతంలో నిర్మించిన నిర్మాణాలను ప్రత్యేకంగా బౌద్ధులకు సంబంధించిన మ్యూజియంగా మార్చాలని కోరారు.



తిక్కవానిపాలెంలో ఆలయంలో అర్చకులు పూజలు



అక్కయ్యపాలెం : జగ్గారావు వంతెన వద్ద ఆలయంలో క్షీరాభిషేకం



సీతమ్మధార : నక్కవానిపాలెంలో మహాశివుడికి పూజలు



సీతమ్మధార : ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద పూజలో పాల్గొన్న భక్తులు

శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

» భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు » వేకువ జాము నుంచే దర్శనాలు » దర్శనాలకు పోటెత్తిన భక్తులు

అక్కయ్యపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం చివరి సోమవారం శివాలయాల్లో క్షీర, విభూది అభిషేకాలు నిర్వహించాట. వివిధ ప్రాంతాల్లోని భక్తులు తెల్లవారు జామున నుంచే శివాలయాలకు వెళ్లి భోళాశంకరుడికి పూజలు చేశారు. చివరి సోమవారం కావడం వల్ల భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కైలాసపురం, లక్ష్మీనారాయణపురం, రామకృష్ణానగర్, జగ్గారావు బ్రిడ్జి దగ్గర, రైల్వే న్యూ కాలనీలోని శివాలయాలు కిక్కిరిశాయి.

కంచరపాలెంలో..

కంచరపాలెం : కార్తీకమాసం నాలుగో సోమవారం సందర్భంగా కంచరపాలెం పరిసర ప్రాంతాల్లో శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. తిక్కవానిపాలెం, గంగన్న నగర్, రెడ్డి కంచరపాలెం, గొల్ల కంచరపాలెం, తుమ్మడిపాలెం తదితర ఆలయాల్లో వేకువ జాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు, వివిధ మాలధారణ చేసిన స్వాములుతో ఆలయాలు రద్దీగా మారాయి.తిక్కవానిపాలెం ఆలయంలో రామకృష్ణ శర్మ, మంగారావు శర్మ నేతృత్వంలో శివునికి ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించారు.

సీతమ్మధారలో

సీతమ్మధార :గ్రేటర్ విశాఖ 24వ వార్డు నక్కవానిపాలెంలో గల ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కార్తీక సోమవారం నాలుగోవారం పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా శివలింగానికి క్షీరం, పంచామృతాలతో అభిషేకాలను ఆలయ అర్చకులు రామారావు శర్మ, ఉర్ది మహేష్ శర్మలు నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తుల శివనామశ్మరణతో ఆలయాలు మార్మోగాయి.

సీతంపేటలో..

సీతంపేట : సీతంపేట పార్వతీశ్వరాలయంలో కార్తీక సోమవారం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం అర్చకులు శివాజి శర్మ, భాస్కర శర్మ అర్చక బృందం మహా శివలింగానికి భష్మంతో అభిషేకాలు నిర్వహించారు. వేదమంత్రలతో పూజలు నిర్వహించారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



శ్రీనివాసనగర్‌లో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

అక్కయ్యపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 43వ వార్డు శ్రీనివాసనగర్‌లో రూ.50 లక్షలతో నిర్మించనున్న కర్రివారి బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే వార్డులో ఎటువంటి సమస్య ఉన్నా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, టీడీపీ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి మోహన్, కూటమి నాయకులు నజీర్, శ్యామలా దీపిక, బొడ్డేటి శ్రీదేవి, పసుపులేటి ఉషాకిరణ్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

25వ వార్డులో సమస్యల పరిష్కారానికి వినతి

సీతమ్మధార, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 25వ వార్డు సీతంపేట మధురానగర్‌లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ ఎస్.రమేష్‌కు వినతి పత్రం అందజేశారు.

బీవీకే కళాశాల పక్కన గల సీసీ రోడ్డులో అక్రమంగా గెడ్డకు అనుకొని నిర్మాణాలు సాగాయని, కంటైనర్లతో వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు.

బుల్లయ్య కళాశాల విద్యార్థులకు పతకాలు



విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ మధుకుమార్

సీతమ్మధార, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రా యూనివర్శిటీ గోల్డెన్ జూబ్లీ మైదానంలో నిర్వహించిన అంతర్ జిల్లా అథ్లెటిక్స్ పురుషులు, మహిళల ఛాంపియన్ షిప్ పోటీలలో బుల్లయ్య కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈఈఈ తృతీయ సంవత్సరం చదువుతున్న స్రవంతి డిస్కస్ త్రో, హ్యామర్ త్రోలో బంగారు పతకాలను సాధించగా, ప్రసన్నకుమార్, ఢిల్లేశ్వరి, మోహనాంజలి, స్రవంతి 4100 మీటర్స్ రిలే రేస్‌లో పాల్గొని కాంస్య పతకాలను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.దీపక్ చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ యు.గంగాభవాని విద్యార్థులను అభినందించారు.

సుజాతకు ఎమ్మార్పీఎస్ నేత అభినందనలు

కంచరపాలెం, నవంబరు 25 : ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘం డైరెక్టర్‌గా నియమితులైన ఈతలపాక సుజాతను ఉత్తరాంధ్ర ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వీఆర్వీ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ తనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

ఐటీఐ అభ్యర్థులకు జాబ్‌మేళా రేపు

కంచరపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో ఈ నెల 27న (బుధవారం) జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో అన్ని ట్రేడులు ఉత్తీర్ణులైన వారు, ఇంటర్, డిప్లొమా ఉత్తీర్ణులు హాజరు కావచ్చన్నారు.

చెన్నైకు చెందిన ప్రముఖ కంపెనీ ఇంఫాక్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు నిరుద్యోగ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హత గల నిరుద్యోగులు అన్ని ధ్రువపత్రాలతో పాటు బయోడేటాను తీసుకొని బుధవారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని శ్రీకాంత్ సూచించారు. ఎంపికైన వారికి నెలకు వేతనం రూ.13900తో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారన్నారు.

మార్గశిర మాసోత్సవాలకు పక్కా ఏర్పాట్లు

... 5వ పేజీ తరువాయి

మాసోత్సవాలు నిర్వహిస్తాం. కనకమహాలక్ష్మీకి గురువారం ప్రీతిపాత్రం కావడంతో ఆ రోజున ప్రత్యేక పూజలు ఉంటాయి.

ప్ర: ఎంతమంది వస్తారని అంచనా?

జ: ప్రతి రోజూ 3 వేల మంది, గురువారాల్లో 5 వేల మంది వరకు వస్తారని అంచనా వేసి ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా క్యూలైన్లు పెడుతున్నాం. దేవస్థానం తరఫున ప్రధాని రహదారి నుంచి అమ్మవారి ఆలయం వరకూ రెండు లైన్లు ఉంటాయి. ప్రధాన రహదారిపై పోలీసుల సూచన మేరకు మరిన్ని లైన్లు పెడతాం. ఏ క్యూలైన్ అయినా తప్పనిసరిగా నీడ ఉండాలని, భక్తులు ఎండలో నిల్చోకూడదని కలెక్టర్ సూచించారు. ఆ మేరకు పెండాళ్లు వేస్తున్నాం.

ప్ర: ప్రత్యేక పూజలు ఏమిటి..?

జ: ప్రతి గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయి. ఇక డిసెంబరు 22న చతుర్వేద సభ, అర్చక సదస్సు నిర్వహిస్తున్నాం. 23న నాదస్వర కచేరి, 26న సహస్ర ఘటాభిషేకం, మహా అన్నదానం ఉంటాయి. 28వ తేదీన జగదాంబ సెంటర్‌లోని అంబికా బాగ్ నుంచి ఆలయం వరకు రథయాత్ర ఉంటుంది. 2వ తేదీ అర్ధరాత్రి 12.01 గంటలకు మొదటి పూజ. పంచామృత సేవ చేసి దర్శనాలు ప్రారంభిస్తాం.

ప్ర: అన్నదానం ఎంత మందికి?

జ: ప్రతిరోజూ అన్నదానం ఉంటుంది. మార్గశిర ఉత్సవాల్లో రోజుకు 2 వేల మందికి, మహా అన్నదానం రోజున 20 వేల మందికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ప్ర: వాహనాలకు పార్కింగ్ ఎక్కడ?

జ: మున్సిపల్ స్టేడియం, విక్టోరియా ఆస్పత్రి ఆవరణ, కొత్తరోడ్డు ఆర్చి గేటు వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించాం. ఆర్టీసీ బస్సులు ఉచితంగా నడపడానికి దాతలు సాయం చేస్తున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి భక్తులు ఉచితంగా రావచ్చు. ఈసారి ఆనందపురం, మధురవాడల నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ప్ర: సేవలకు టిక్కెట్ ధరలు?

జ: గురువారం రోజు నిర్వహించే పంచామృత సేవకు రూ.7,500, సాధారణ రోజుల్లో అయితే రూ.2,500 టిక్కెట్ పెట్టాం. ఒక టిక్కెట్‌పై దంపతులు, చిన్నపిల్లలు ఇద్దరు పాల్గొనవచ్చు. ఉదయం 5 నుంచి 6 గంటలు, 11.30 12 గంటలు, సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య ఈ సేవ ఉంటుంది.

ప్ర: దర్శనాలకు టిక్కెట్లు?

జ: ధర్మ దర్శనం ఉచితంగా చేసుకోవచ్చు. విశిష్ఠ దర్శనం రూ.500, ప్రత్యేక దర్శనం రూ.200, శీఘ్ర దర్శనం రూ.100 టిక్కెట్లు పెట్టాం. వీటికి రీడింగ్ రూమ్ వద్ద టిక్కెట్లు ఇస్తారు.

రైల్వే జోన్ భవనం 12 అంతస్థులు

... 5వ పేజీ తరువాయి

ఇందులో డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సెక్రటరీ, ఏజీఎం, మీటింగ్ రూమ్, ఎస్‌డీజీఎం రూమ్, పాంట్రీ, మెడికల్ రూమ్ ఉంటాయి.

ఎనిమిదో అంతస్థు: బిల్డప్ ఏరియా 2,702.83 చ.మీ. ఇందులో పర్సనల్ డిపార్టుమెంట్, కిచెన్, క్యాంటీన్, ఎగ్జిక్యూటివ్ డైనింగ్, స్టోర్స్ ఉంటాయి.

తొమ్మిదో అంతస్థు: బిల్డప్ ఏరియా 2,702.83 చ.మీ. ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగాలు, సమావేశ మందిరం, ప్రి కాన్ఫరెన్స్ హాలు ఉంటాయి.

- నాలుగు లిఫ్టులు. ఒక్కో దాంట్లో 13 మంది వెళ్లొచ్చు.
- స్టెయిర్ కేసులు 2

నిర్మాణ వ్యయం

కింద బేస్‌మెంట్‌కు రూ.13.53 కోట్లు, అప్పర్ బేస్‌మెంట్‌కు రూ.13.45 కోట్లు, గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ7.32 కోట్లు, మొదటి అంతస్థుకు రూ.8.73 కోట్లు, ఆ తరువాత ప్రతి అంతస్థుకు రూ.7.32 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు.

భవనం వెలుపల అభివృద్ధి పనులకు రూ.10.17 కోట్లు, సీసీ టీవీ కెమెరాలు, లాన్, ఇంటీరియన్, ఫర్నిషింగ్‌లకు రూ.23.5 కోట్లు అవుతాయని అంచనా వేశారు. మొత్తంగా కలిపి రూ.154.82 కోట్లు వ్యయం అవుతుందని లెక్క తేల్చారు.

7న మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

... 5వ పేజీ తరువాయి

ఎంపిక చేశారు. విద్యార్థులకు ఈ ఏడాది ఇంతవరకూ నిర్వహించిన ఎఫ్ఎ-1,2 పరీక్షల మార్కుల కార్డు, ఆరోగ్య సంబంధిత పరీక్షల వివరాలతో కూడిన కార్డులు అందజేస్తారు. విద్యార్థి చదువుపై తల్లిదండ్రులతో సంబంధిత టీచర్ చర్చిస్తారు. తరువాత విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో సమావేశం నిర్వహించి పాఠశాలకు పలు ఇతోధికంగా సాయంచేసిన వ్యక్తులకు సన్మానిస్తారు. పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచడం ఈ మెగా పేరెంట్, టీచర్ సమావేశాల ప్రధాన ఉద్దేశమని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులను సమాజానికి అందించడం, పాఠశాలకు అవసరమైన వసతుల కల్పనలో ప్రజల చేయూత, తదితర అంశాల కోసం సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో జరగనున్న సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

చిత్తశుద్ధితో పనిచేస్తా

... 5వ పేజీ తరువాయి

కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఎన్‌టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, ఇతర పార్టీ నాయకులు ప్రణవ్ గోపాల్‌ను అభినందించారు. వీఎంఆర్‌డీఏ తరఫున కమిషనర్ విశ్వనాథన్ శుభాకాంక్షలు తెలిపారు. తనకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి లోకేశ్, పురపాలక శాఖా మంత్రి నారాయణ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ప్రణవ్‌గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలను అందుకునేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. రోజూకార్యాలయంలో అందుబాటులో ఉంటానన్నారు.



మాట్లాడుతున్న శ్యామ్ మాధవదాస

రేపటి నుంచి లక్ష దీపోత్సవం

డాబాగార్డెన్స్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : హరేకృష్ణ మూమెంట్ విశాఖపట్నం ఆధ్వర్యంలో బుధవారం నుంచి ఆదివారం వరకు లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి శ్యామ్ మాధవ దాస తెలిపారు. సోమవారం ఆయన డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అయిదు రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు గంభీరంలోని హరేకృష్ణ వైకుంఠం మందిర నిర్మాణ ప్రదేశంలో దీపోత్సవం జరుగుతుందన్నారు. ఆకాశ దీపం, తొలిదీపం, సాంస్కృతి కార్యక్రమాలు, దామోదర హారతి భక్తులతో లక్ష దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆయన కోరారు.

నేడు నిరసన ర్యాలీ

జగదాంబ కూడలి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన సీటూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రైల్వే డీఆర్ఎం ఆఫీసు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు.

వన్‌టౌన్‌లో శరవేగంగా రోడ్ల నిర్మాణం

జగదాంబ కూడలి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వన్ టౌన్‌లో కనక మహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు పురస్కరించుకొని జీవీఎంసీ అధికారులు రోడ్లను సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.పూర్ణామార్కెట్ నుంచి రీడింగ్ రూమ్ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం నెలకొన్న విషయం తెలిసిందే. టౌన్ కొత్త రోడ్డు నుంచి రీడింగ్ రూమ్ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం ముఖద్వారం వరకు మెయిన్ రోడ్డు గతుకులమయంగా మారింది. ఇరువైపులా ఫుట్‌పాత్ నిర్మాణాలు కూడా ఏడాదిగా నత్తనడకన సాగుతున్నాయి. దీంతో పూర్ణామార్కెట్ నుంచి పాత పోస్టాఫీసుకు వెళ్లేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. 2 నుంచి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు జరగనుండడంతో అధికారులు టౌన్ కొత్త రోడ్డు నుంచి రీడింగ్ రూమ్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు.కొత్తగా నిర్మాణం చేపట్టడంతో భక్తుల్లో ఆనందం వ్యక్తమవుతుంది.



టౌన్ కొత్తరోడ్డు నుంచి రీడింగ్ రూమ్ వరకు జరిగిన రోడ్డు పనులు

శివాలయాల్లో భక్తుల పూజలు

జగదాంబ కూడలి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము అయిదు గంటల నుంచే ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. వన్ టౌన్‌లోని అతి పురాతన శివాలయంతో పాటు దసపల్లా హోటల్, రిజర్వు బారెక్స్ వద్ద ఉన్న ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

డాబాగార్డెన్స్ : టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న దేవాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి చంద్రమౌళీశ్వర స్వామిని దర్శించుకున్నారు.సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జీవీ రమాభాయి, ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, కె. మన్మథరెడ్డి, సుకుమార్, లక్ష్మణరావు పాల్గొన్నారు.



వన్‌టౌన్ పాత శివాలయంలో భక్తులు

దిష్టిబొమ్మలు!

... 5వ పేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. వీటిని ఏర్పాటుచేసిన తర్వాత నామమాత్రంగా మైక్ అనౌన్స్‌మెంట్, సీసీ కెమెరాలు పనిచేశాయి తప్పితే వాటివల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లభించలేదు. 2020లో ఎల్‌జీ పాలీమర్స్ ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రాంతంలోనే నాలుగు స్మార్ట్ పోల్స్ ఉన్నప్పటికీ వాటి నుంచి ముందస్తు సమాచారంగానీ, గాలిలో విషవాయువులు కలిసిపోయాయనిగానీ అనౌన్స్ చేయకపోవడం వాటి పనితీరుకు అద్దం పట్టింది.

నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుచేసిన కొన్ని ప్రాంతాల్లో మొక్కలు పెరిగిపోవడంతో అవి కనిపించడం లేదు. వీటి నిర్వహణపై అధికారులు దృష్టి సారించకపోవడంతో తుప్పుపట్టేశాయి. వాటికి ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదు. కొన్ని కిందికి వేలాడుతున్నాయి. ఉన్నతాశయంతో ఏర్పాటుచేసిన స్మార్ట్ పోల్స్ ప్రస్తుతం నిరుపయోగంగా మారడంతో నగరవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా వీటి నిర్వహణపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

టీటీడీ ఆలయంలో పవిత్రోత్సవాలు



పూజలు చేస్తున్న వేద పండితులు

సాగర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రుషికొండలో ఉన్న శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా తొలుత సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ పూజలు నిర్వహించారు. మంగళవారం పవిత్ర ప్రతిష్ఠ, 27న మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు పవిత్ర సమర్పణ, 28న సాయంత్రం 6 నుంచి 8 వరకు పూర్ణాహుతి జరుగుతుందన్నారు.కార్యక్రమంలో టీటీడీ ఆగమ అడ్వైజర్ వేణుగోపాల్, ఏఈఓ జగన్మోహనాచార్యులు కిశోర్, పాల్గొన్నారు.

దేవాలయాల్లో విశ్వబ్రాహ్మణులకు నామినేటెడ్ పోస్టుల పట్ల హర్షం

మహారాణిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : దేవాలయాల్లో భర్తీ చేయనున్న నామినేటెడ్ పోస్టుల్లో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేయడం హర్షణీయమని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం బీసీ విభాగం కన్వీనర్ గోడి నరసింహాచారి అన్నారు. సోమవారం ఆ సంఘం నాయ కులు దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసింహాచారి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మంది జనాభా ఉన్న విశ్వబ్రాహ్మణులకు దేవాలయాల్లో నామినే టెడ్ పోస్టులు ఇవ్వాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారని చెప్పారు. ఆయన్ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశామన్నారు.

ఆరు వినతుల స్వీకరణ : జడ్సీ



వినతులను పరిశీలిస్తున్న జడ్సీ రాము

జ్ఞానాపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జోన్-5 జడ్సీ బి.రాము ఆదేశించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి ఆరు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రణాళికా విభాగానికి 3, రెవెన్యూ విభాగానికి 2, తాగునీటి సరఫరా విభాగానికి 1 చొప్పున అర్జీలు వచ్చినట్టు చెప్పారు. వాటిని ఆయా శాఖలకు పంపించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో కార్యాలయం సూపరింటెండెంట్ రమణ, ఏఎంహెచ్ఓ సునీల్ కుమార్, ఆర్ఓలు బాబూరావు, రాజ్యలక్ష్మి,ఏపీడీ పుణ్యవతి, ఈఈ తారప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన



జోనల్ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన

జ్ఞానాపురం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తాటిచెట్లపాలెం వద్ద ఉన్న ఏఎస్ఆర్‌నగర్‌లో టిడ్కో ఇళ్లల్లో ఉంటున్న వారికి కుళాయిలు ఏర్పాటు చేయాలని, అలాగే పట్టాలు ఉన్న వారికి ఇంటి పన్ను వేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సేవా సంఘం నాయ కులు డిమాండ్ చేశారు. సోమవారం వారు స్థానికులతో కలిసి జ్ఞానాపురం జోనల్ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లల్లో ఉంటున్న వారంతా రోజువారీ కూలీలు కావడంతో తక్ష ణమే వారికి వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు మంజూరు చేయాల న్నారు. దీనిపై జడ్సీ సానుకూలంగా స్పందించడంతో స్థానికులు నిరసన విరమించారు.

గలీజు!

... 5వ పేజీ తరువాయి

లీజుదారుడు ఇంతవరకూ జీవీఎంసీకి పూర్తిస్థాయిలో డబ్బు చెల్లించలేదని సమాచారం. ఇప్పటికే ఆక్వా కాంప్లెక్స్‌ను లీజుకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న క్రీడా సంఘాలు, వామపక్ష పార్టీలు తాజా బకాయిలు నేపథ్యంలో లీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జీవీఎంసీకి ఆదాయం రాకపోగా, లీజుదారుడు మాత్రం భారీగా ఫీజులు నిర్ణయించి బాగా లబ్ధిపొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పైగా స్విమ్మింగ్‌పూల్స్ నిర్వహణకు 50 మంది సిబ్బందిని నియమించాలని ఒప్పందంలో నిబంధన విధించినప్పటికీ, లీజుదారుడు మాత్రం అరకొర సిబ్బందితోనే కాలం నెట్టుకొస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల స్విమ్మింగ్‌కు దిగిన వారికి చర్మసంబంధిత వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా లీజుపై అధికారులు కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకుంటే యువత, చిన్నారులకు అందుబాటు ఫీజులతో శిక్షణ లభించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఈ విషయం జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ వద్ద ప్రస్తావించగా ఆక్వా స్పోర్ట్ కాంప్లెక్స్ నిర్వహణపై ఎలాంటి ఆరోపణలు లేవని కొట్టిపారేశారు. లీజు చెల్లిస్తున్నారని, గత మూడు నెలలకు సంబంధించిన లీజు మొత్తానికి నోటీసు తయారుచేసి పంపిస్తే, ఆ మొత్తాన్ని మాత్రమే కట్టాల్సి ఉంటుందన్నారు. నగర ప్రజలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్విమ్మింగ్‌ను అందుబాటులోకి తెచ్చామని, ఫీజులు కూడా మిగిలినచోట్లతో పోల్చితే తక్కువగానే ఉన్నాయన్నారు. నిర్వహణపై ఎప్పటికప్పుడు అధికారులతో తనిఖీ చేయిస్తున్నామని, ప్రమాణాలపరంగా లోపం లేదన్నారు. జీవీఎంసీ కూడా అంతే ఫీజులతో నిర్వహించాల్సి ఉంటుందని, అయితే నిర్వహణలో సాంకేతికంగా ఇబ్బందులు వచ్చే ప్రమాదం లేకపోలేదన్నారు. లీజుదారుడు ఒప్పందంలో పేర్కొన్న దానికి మించి ఫీజులు వసూలు చేసినా, లీజు సకాలంలో చెల్లించకపోయినా, ప్రమాణాలకు లోబడి నిర్వహించకపోయినా చర్యలు తీసుకోవడంలో రాజీపడే ప్రసక్తే ఉండదన్నారు.


వెంకోజీపాలెం : కొత్త వెంకోజీపాలెం శివాలయంలో అభిషేకాలు


వెంకోజీపాలెం : పూజలు చేస్తున్న భక్తులు


వెంకోజీపాలెం : తులసి కోట వద్ద మహిళల పూజలు


ఆరిలోవ : ధ్వజస్తంభం వద్ద దీపారాధన నిర్వహిస్తున్న మహిళలు

శివాలయాల్లో భక్తజన సందోహం

» వేకువ జాము నుంచి పోటెత్తిన భక్తులు » కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు » మార్మోగిన శివ నామస్మరణ

వెంకోజీపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం ఆఖరి సోమవారం శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శివుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈశ్వరుడికి అత్యంత ప్రీతిప్రాయమైన కార్తీక మాసంలో అభిషేకాలు, పూజలు నిర్వహించుకుంటే మంచి జరుగుతుందనే విశ్వాసంతో భక్తులంతా తెల్లవారుజాము మూడు గంటల నుంచి ఆలయాలకు చేరుకొని అభిషేకాలు చేపట్టారు.

కొత్త వెంకోజీపాలెంలో..

కొత్త వెంకోజీపాలెంలోని దేవదాయ, ధర్మాదాయశాఖ అధీనంలోని శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వరాలయంలో వేకువ జాము నుంచి కార్తీక మాసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఆరవెల్లి సూర్యప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో ఎ.రామకృష్ణ శర్మ, పి.సుబ్రహ్మణేశ్వర శాస్త్రి, పి.బాల భాస్కరశర్మ తదితరులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహా రుద్రాభిషేకాన్ని జరిపారు. ఈ సందర్భంగా శివలింగాన్ని పసుపుతో అలంకరించారు. సాయంత్రం మహిళలు ధ్వజ స్తంభం వద్ద ఆకాశ జ్యోతిని వెలిగించారు. ఈవో బండారు ప్రసాద్, సిబ్బంది రాంబాబు, రామాంజనేయులు, ఇతర సిబ్బంది భక్తులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టారు. వీరికి స్థానిక గ్రామసేవాసంఘం సభ్యులు, ఇతర భక్తులు సహాహారం అందించారు.

అలాగే కేఆర్ఎం కాలనీ, ఇసుక తోట, హెచ్‌బీ కాలనీ శివాలయాల్లో ఆఖరి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణం చేశారు.

త్రిమూర్తిక వెంకటేశ్వకస్వామి ఆలయంలో..

ఎంఎంటీసీ కాలనీ త్రిమూర్తిక వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెంకటరమణాచార్యులు, గోపాలకృష్ణ భక్తుల పేరిట అభిషేకాలు జరిపారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలోనున్న ధజస్తంభం వద్ద ఆకాశజ్యోతులను వెలిగించారు. ఇందులో ఆలయ కార్యదర్శి సావిత్రి, కోశాధికారి కె.సుబ్బారాయుడు, మేనేజరు బి.సన్యాసిరావు తదితరులు ఉన్నారు.


మద్దిలపాలెం : ప్రసాద వితరణ చేస్తున్న శ్రీకృష్ణ యువజన సంఘం ప్రతినిధులు

ఆరిలోవలో..

ఆరిలోవ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం ఆఖరి సోమవారం శివ నామస్మరణతో మోరుమోగాయి. వేకువ జామున మూడు గంటల నుంచి ఆలయాల వద్ద భక్తులు క్యూ కట్టారు. డ్రైవర్స్ కాలనీలో వెలసిన బాలా త్రిపుర సుందరీ సహిత మల్లేశ్వర స్వామి ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. క్షీరాభిషేకాలు చేపట్టారు. ఆలయ ట్రస్టీ కృష్ణం రాజు ఏర్పాట్లును పర్యవేక్షించారు. పెదగదిలిలో గల అన్నపూర్ణ సహిత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, ఈశ్వరదేవి నగర్ కొండవాలు ప్రాంతం, ఆరిలోవ ఆఖరి బస్టాపు వద్ద గల ద్వాదశ లింగేశ్వర ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పీతలవానిపాలెం శ్రీరామలింగేశ్వర ఆలయంలో చివరి కార్తీక మాస సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ సమేత పరమేశ్వరునికి క్షీరాభిషేకం, కుంకుమ అర్చన పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేశారు.

1న శ్రీసువర్చలా హనుమ కల్యాణం

ఎంవీపీ కాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : లోక కల్యాణార్థం శ్రీసువర్చలా హనుమ కల్యాణ మహోత్సవాన్ని డిసెంబరు 1న ఎంవీపీ కాలనీలోని ఆరో సెక్టరు భద్రం కమ్యూనిటీ హాలు ఆవరణలో నిర్వహించనున్నట్టు శ్రీరామ పంచాయతన చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు రామలింగేశ్వరరావు, సన్యాసిరావు, శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్టు వ్యవస్థాపకులు ఎంఎస్ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో కాశీపుర వాసి, సిగ్మా కంపెనీ అధినేత డాక్టర్ ఉలిమిరి వేంకట సోమయాజుల పర్యవేక్షణలో కల్యాణం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. 1న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ కల్యాణ మహోత్సవం జరుగుతుందని, అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించనున్నట్టు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులందరూ హాజరు కావాలని కోరారు.

రుషికొండ ప్యాలెస్‌ను మ్యూజియంగా మార్చాలి

సీతమ్మధార, నవంబరు 25 : రుషికొండ ప్యాలస్‌ను మ్యూజియంగా మార్చాలనిబుద్ధిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధారలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును అసోసియేషన్ ప్రతినిధులు వెళ్లి వినతిపత్రం సమర్పించారు. బుద్ధిస్ట్ ప్రాంతంగా ప్రాచుర్యం పొందిన ఆ ప్రాంతంలో నిర్మించిన నిర్మాణాలను ప్రత్యేకంగా బౌద్ధులకు సంబంధించిన మ్యూజియంగా మార్చాలని కోరారు.

ఆనందోత్సాహాల మధ్య దీపోత్సవం


పద్మావతి సమేత అలివేలుమంగ వేంకటేశ్వరస్వామి పంచలోహ విగ్రహాలు


దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఎంవీపీ కాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి దేవస్థానం, విశాఖ జిల్లా హిందూ ధర్మ ప్రచారం పరిషత్, జిల్లా ధార్మిక కమిటీ ఆధ్వర్యంలో ఎంవీపీ కాలనీ ఎనిమిదో సెక్టరులోని టీటీడీ హెచ్‌డీపీపీ ఈ దర్శన్ కార్యాలయం ఆవరణలో సోమవారం సాయంత్రం పవిత్ర కార్తీక దీపోత్సవం నిర్వహించారు. దీపోత్సవంలో భాగంగా శ్రీవేంకటేశ్వరుని పంచలోహ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ వైదిక ఆచారాలను అనుసరించి టీటీడీ అర్చకులు పూజలు నిర్వహించారు. కార్తీక దీపం దివ్యమైన కాంతిని అనుభవించడానికి, భగవంతుని అనుగ్రహాన్ని పొందడానికి దీపోత్సవం ఒక భగవత్సంకల్పిత కార్యక్రమంగా అర్చకులు వర్ణించారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తులకు పూజా సామగ్రిని నిర్వాహకులు ఉచితంగా అందించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఎదురుగా ఉన్న టీటీడీ కల్యాణ మండపంలోనూ పూజా ఏర్పాట్లు చేశారు. కొందరు భక్తులను అక్కడకు పంపించి, పూజలు నిర్వహించారు.


భక్తులు వెలిగించిన కార్తీక దీపాలు

పసుపుతో శివలింగం అలంకరణ



వెంకోజీపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం ఆఖరి సోమవారం పురస్కరించుకుని కొత్త వెంకోజీపాలెం శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వరాలయంలో శివలింగాన్ని పసుపు, పుష్పాలతో అలంకరించారు. తెల్లవారు జాము నుంచి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి, అనంతరం రుద్రాభిషేకం నిర్వహించిన తరువాత శివలింగానికి ఈ ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి సూర్యప్రకాష్ శర్మ, ఎ.రామకృష్ణ, సుబ్రహ్మణ్యశాస్త్రి, బాల భాస్కర శర్మ పూజలు జరిపారు.

విశాఖ బీచ్‌లో గుంటూరు పిల్లలు

» తల్లిదండ్రులకు సమాచారం అందించి 3వ పట్టణ పీఎస్‌కు తరలించిన పోలీసులు



పారిపోయి వచ్చిన పిల్లలను త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించిన పోలీసులు

మద్దిలపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు నుంచి పారిపోయిన వచ్చిన ఇద్దరు చిన్నారులను సోమవారం పోలీసులు పట్టుకుని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. ఆర్కే బీచ్‌లోని మురీమిక్చర్ బండి వద్ద సుమారు పదకొండేళ్ల వయసు ఇద్దరు పిల్లలు సంచరిస్తుండగా తిరుగుతుండగా, అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాసరావు వారివద్దకు వెళ్లి ఆరా తీశారు. తాము గుంటూరుకు చెందిన ఎస్కే హసీమ్(11), అబ్దుల్ రఫీలుగా పిల్లలు చెప్పారు. 7వ తరగతి చదువుతున్న ఆ చిన్నారులు ఇంట్లో పెద్దలకు చెప్పకుండా విశాఖ వచ్చినట్టు పోలీసులకు తెలిపారు.

దీంతో పోలీసులు ఆ ఇద్దరు పిల్లల్ని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు.

ఐటీఐ అభ్యర్థులకు జాబ్‌మేళా రేపు

కంచరపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటీఐలో ఈ నెల 27న (బుధవారం) జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో అన్ని ట్రేడులు ఉత్తీర్ణులైన వారు, ఇంటర్, డిప్లొమా ఉత్తీర్ణులు హాజరు కావచ్చన్నారు.

చెన్నైకు చెందిన ప్రముఖ కంపెనీ ఇంఫాక్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు నిరుద్యోగ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హత గల నిరుద్యోగులు అన్ని ధ్రువపత్రాలతో పాటు బయోడేటాను తీసుకొని బుధవారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని శ్రీకాంత్ సూచించారు. ఎంపికైన వారికి నెలకు వేతనం రూ.13900తో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ విజేత విశాఖ బాలికల జట్టు


విజేత విశాఖపట్నం బాలికలకు ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అండర్-17 రాష్ట్ర స్కూల్స్ గేమ్స్ నెట్ బాల్ విజేతగా విశాఖపట్నం బాలికల జట్టు నిలిచింది. అన్నమయ్య జిల్లా సీటీఎం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ పోటీలు సోమవారంతో ముగిశాయని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వసంత తెలిపారు. విజేత జట్లకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా బహుమతులు అందజేశారు.ఈ పోటీల్లో ప్రతిభ చూపిన బాలికలు డిసెంబరులో పంజాబ్‌లో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు : హిందూజా, వెంకటరేష్మా (పశ్చిమ గోదావరి), జాగారపు ప్రణతి, రిషిత (విశాఖపట్నం), సుప్రియ (కృష్ణా), సాత్విక (కడప), హన్సిక (అనంతపురం), కళ్యాణిరేవతి (తూర్పు గోదావరి), బీష్మా, వర్షి (చిత్తూరు), భానుప్రియ (గుంటూరు). స్టాండ్ బైగా : చంద్రకళ (చిత్తూరు), శిరీషా (విశాఖపట్నం), పోషిత (పశ్చిమగోదావరి), పూజిత (కృష్ణా), సింధూరి (కడప) ఎంపికయ్యారని అబ్జర్వర్ రామాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నాగరాజు, నరేష్ బాబు, పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం కలిగించాలి


పలు విభాగాల అధికారులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

వెంకోజీపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలను పరిష్కారం, మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా నిర్వహిస్తోందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ పేర్కొన్నారు. పీజీఆర్ఎస్‌లో విశాఖ నగర ప్రజలు చేసుకుంటున్న వినతులు,ఫిర్యాదులకు సంబంధించిన సమస్యలను నిర్ణీత సమయంలో సూక్ష్మంగా, క్షుణ్ణంగా పరిశీలించిపరిష్కరించాలని, పీజీఆర్ఎస్‌పై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, అధికారులను ఆదేశించారు. సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ముందుగా అన్ని జోనల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, పరిష్కారాలపై జోన్లలో అధికారుల వారీగా, వార్డు కార్యదర్శులు వారీగా పరిశీలించారు. పీజీఆర్ఎస్ వినతులపై సమస్యలను అన్ని జోన్లు, ప్రధాన కార్యాలయానికి సంబంధించి పరిష్కరించినట్టుగా ప్రజలకు సమాధానాలు సమర్పించినప్పటికీ, వచ్చిన ఫిర్యాదులే మళ్లీ ప్రజలు నమోదు చేసుకుంటున్నారని, ఆయా సమస్యలపై పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించి వివరణ ప్రజలకు అందించడంలో చాలా లోపాలు కనిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించి ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయన్నారు. సమస్యలను పరిష్కరించిన తరువాత ఫిర్యాదుదారులకు ప్రధాన కార్యాలయం నుంచి ఫోన్ ద్వారా సమస్య పరిష్కారాలపై ప్రజల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకోగా, ఎక్కువమంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఫిర్యాదుదారులకు సమాచారం అందించినప్పుడు సమస్యలు సంబంధించి పరిష్కరించేందుకు కాలం పట్టినట్లయితే వాటి పనితీరును అధికారులు వివరించాలన్నారు. ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవటం సరికాదని, యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వీడి జీతాలు ఇవ్వాలని డైరెక్టర్ (ఫైనాన్స్) గణేష్‌ను ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పరిపాలన భవనంలో డైరెక్టర్‌తో సమావేశమైన నాయకులు మాట్లాడుతూ జీతాలు లేక ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీతాలు ఎందుకు ఇవ్వటం లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. ఉద్యోగులు, కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. జీతాల విషయంలో నిర్లక్ష్యం చేస్తే భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, జె.రామకృష్ణ, యు.రామస్వామి పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **మెకానిక్ రాఖీ:** మెలోడి, శరత్, కామేశ్వరి, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)
● **దేవకీనందన వాసుదేవ:** జగదాంబ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
● **జీబ్రా:** శారద, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), తాతా (తగరపువలస)
● **కంగువా:** సంగం, రమాదేవి, శ్రీరామ, కామేశ్వరి, మౌర్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక)
● **లక్కీభాస్కర్:** వెంకటేశ్వర
● **అమరన్:** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 56, టమాటా 36, వంకాయలు(తెలుపు) 32, వంకాయలు (నలుపు) 42, బెండకాయలు 34, పచ్చిమిర్చి 32, కాకరకాయలు 34, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 38, క్యాబేజి 34, క్యారెట్ 76 దొండకాయలు 34, బంగాళ దుంపలు 40, అరటికాయ (పె) 6, మునక్కాడలు (కిలో) 80, అల్లం (పాతది)50, బరబాటి 32, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 34, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 60, పొటల్స్ 46, కీర దోస 28, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 42, చిలగడ దుంపలు 34, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 45, మామిడి అల్లం 60, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	585
విజయనగరం	589
శ్రీకాకుళం	589

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

'తారామండల్'ను అభినందించిన ఏయూ వీసీ


తారామండల్ ప్రతినిధులను అభినందిస్తున్న ఏయూ వీసీ ఆచార్య శశిభూషణరావు

వెంకోజీపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి వినీల్ జడ్సన్ స్థాపించిన తారామండల్ టెక్నాలజీస్ స్పేస్ స్టార్టప్ సంస్థ ప్రతిష్ఠాత్మకమైన ఫోర్బ్స్ ఇండియా సెలెక్ట్ 200కి ఎంపికైంది. ఈ సందర్భంగా తారమండల్ సభ్యులను ఏయూ వీసీ జి.శశిభూషణరావు సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. 'ఫోర్బ్స్ ఇండియా డి గ్లోబలిస్ట్ సెలెక్ట్ 200 లిస్టు ఫర్ 2024'లో ఆంధ్రప్రదేశ్‌నుంచి తారామండల్ ఒక్కటే స్థానం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా వేలాది నామినేషన్లను పరిశీలించి కేవలం అత్యుత్తమమైన 200 స్టార్టప్ సంస్థలను మాత్రమే ఎంపిక చేసి ఫోర్బ్స్ ఈ గుర్తింపును అందజేసింది. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.ఈశ్వర్‌కుమార్, ప్రిన్సిపాల్ ఆచార్య ఎంవీఆర్ రాజు, ఆచార్య పి.మల్లికార్జునరావు, డి.రాజేష్ పాల్గొన్నారు.

శివాజీనగర్‌లో అన్న సమారాధన


అన్నదానంలో పాల్గొన్న వడ్డిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, నవంబరు 25, (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం నాలుగో సోమవారం సందర్భంగా ఆరిలోవలో శివాజీనగర్-2లో గల అన్నపూర్ణ సహిత పంచాయితన ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో 13వ వార్డు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ, టీడీపీ వార్డు అధ్యక్షుడు పాత్రకుండ ధర్మారావు, కార్యదర్శి యల్లమల్లి సురేశ్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, ఆలయ గౌరవాధ్యక్షుడు పిల్లి వీర్రాజు, కమిటీ సభ్యులు మధు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

22వ వార్డులో హాకర్స్‌జోన్‌లు ఏర్పాటు చేయండి

జీవీఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ మూర్తియాదవ్ వినతి

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ పరిధిలో వీధివ్యాపారుల జీవనోపాధి కోసం హాకర్స్‌జోన్‌లు ఏర్పాటుచేయాలని కోరుతూ జనసేనకు చెందిన 22వ వార్డు కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ సోమవారం.. జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వీధివ్యాపారులు రోడ్డును ఆక్రమించుకుని వ్యాపారాలు చేయడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వీధివ్యాపారుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వార్డులో హాకర్స్‌జోన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు 27న ఎంపిక పరీక్ష

ఎంవీపీ కాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సివిల్స్‌లో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చేందుకు బీసీ స్టడీ సర్కిల్ ఈ నెల 27న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించన్నుట్టు డైరెక్టర్ శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. 236 మంది అభ్యర్థులు విశాఖ, అనకాపల్లి, ఏఎస్ఆర్, విజయనగరం, పార్వతీపురం, మన్యం, శ్రీకాకుళం జిల్లాల నుంచి దరఖాస్తులను సమర్పించారని, వారు ఈ నెల 27న నిర్వహించనున్న పరీక్షకు హాజరు కావాలని కోరారు. ఆ రోజున ఉదయం 9 గంటలకు ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు. హాల్ టిక్కెట్లు ఇప్పటికే పంపించామని, ఎవరికైనా అందని పక్షంలో ఆయా జిల్లాల స్టడీ సర్కిల్‌ను సంప్రదించాలని తెలిపారు. విశాఖ జిల్లా అభ్యర్థులు ఇతర వివరాల కోసం ఫోన్ నెంబరు 94925 69177లో సంప్రదించాలని కోరారు.

క్రీడా విజేతలకు అభినందనలు

ఎంవీపీ కాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో విజయం సాధించిన గాయత్రి విద్యా పరిషత్ విద్యార్థులను ఆ కళాశాల యాజమాన్యం ఎంవీపీ కాలనీలోని డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అభినందించింది. టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పీజీ కోర్సుల విద్యార్థులు రవివర్మ, మహీధర్ వర్మ, సాయిగౌతమ్, ఎ.లోచన్, సాయిసుందర్ మిశ్రా., అథ్లెటిక్స్ వంద మీటర్ల విభాగంలో డిగ్రీ విద్యార్థులు అరుణ్, రజత పతకం., 400 మీటర్ల పరుగులో అరుణ్, జస్వంత్, భరత్ బృందం రజత పతకం సాధించారు. వీరితో పాటు ఫిజికల్ డైరెక్టర్ కిషోర్ కుమార్‌ను ప్రిన్సిపాల్ కేఎస్ బోస్, డైరెక్టర్ డి.గిరిధర్, స్టూడెంట్స్ డీన్ ఆఫ్ అఫైర్స్ ఆచార్య మోహిని, పీఆర్వో డి.శేషపద్మ అభినందించారు.

మహిళలపై హింసను నిర్మూలించాలి

» ఏయూ లా కళాశాల ప్రిన్సిపాల్ సీతామాణిక్యం



సమావేశంలోమాట్లాడుతున్న సీతామాణిక్యం, పాల్గొన్న ప్రొఫెసర్లు

వెంకోజీపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఏయూలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాల, డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ సంయుక్తంగా మహిళలపై హింస నిర్మూలనపై అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.సీతామాణిక్యం మాట్లాడుతూ భారతీయ సమాజంలో నేటికి గృహహింస, సైబర్ స్టాకింగ్ వంటి అనేక రూపాల్లో హింస ప్రబలంగా ఉందని, వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ ఎన్‌బీ చంద్రకళ 'మహిళలపై హింస' అంశంపై, డాక్టర్ ఎల్వీ కృష్ణప్రసాద్ 'భారతదేశంలో మహిళల హక్కుల రాజ్యాంగ చట్టబద్ధమైన రక్షణ' అనే అంశంపై, సీనియర్ న్యాయవాది జహా ఆరా 'మహిళలపై అఘాయిత్యాలు' అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాఘవయ్య, డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌కి చెందిన డాక్టర్ ఉష, డాక్టర్ రవి, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాల ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాబిన్ హుడ్ ఆర్మీ వలంటీర్లు



సేవా వారధులు

పేదలు, దాతలకు వారధిగా 'రాబిన్‌హుడ్ ఆర్మీ'

- ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఉంటూనే సేవ
- నగరంలో ఎనిమిదేళ్లుగా కార్యకలాపాలు

నిత్యావసర సరకుల పంపిణీలో...





వృద్ధులకు అన్నం వడ్డిస్తున్న వలంటీర్లు

సేవ చేయాలనే ఆలోచన ఉంటే చాలదు. దానిని అమలుచేసే విధానమూ తెలియాలి. పేదలకు ఆహారం, సరకులు తదితరాలు అందించాలని ఉన్నా...సమయం, తీరిక లేక ఎంతోమంది ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారి కోరిక తీర్చి పేదలు-దాతలకు మధ్య వారధిగా నిలుస్తున్నారు రాబిన్ హుడ్ ఆర్మీ వలంటీర్లు. ఎప్పుడు, ఎలా, ఏ సాయం అందివ్వాలనుకుంటున్నారో మీ ఆలోచనలు వారితో పంచుకుంటే చాలు...వారే మీ వద్దకు వచ్చి సహాయపడతారు. విభిన్న ఆలోచనలతో గత ఎనిమిదేళ్లుగా నగరంలో ఉత్తమ సేవలందిస్తున్నారు.

సేవ చేయాలనే మనసుంటే చాలు..ఆస్తిపాస్తులతో పనిలేదని నిరూపించారు నగరంలోని కొంతమంది యువత. విభిన్న రంగాల్లో స్థిరపడి, సమాజంలో గౌరవప్రదమైన ఉద్యోగాలు చేస్తూనే పేదలు-దాతలకు మధ్య వారధిగా నిలుస్తున్నారు. రాబిన్ హుడ్ ఆర్మీ పేరిట వలంటీర్లుగా ఉత్తమ సేవలతో భవిష్యత్తు తరానికి మార్గనిర్దేశనం చేస్తున్నారు. విధులను నిర్వర్తిస్తూనే ఖాళీ సమయాన్ని సమాజానికి అంకితం చేస్తున్నారు. నిరుపేదలు, నిర్భాగ్యులు, అనాథలకు సేవలందించాలనే సత్సంకల్పంతో విశాఖ కేంద్రంగా రాబిన్ హుడ్ ఆర్మీ ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ రంగాల్లోని వారు వలంటీర్లుగా చేరి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సభ్యుల్లో ఐదుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ముగ్గురు వైద్యులు, ఇద్దరు టీచర్లు ఉన్నారు. ప్రస్తుతం ఇరవై మంది వలంటీర్లుగా పనిచేస్తున్నారు. దాతల నుంచి విరాళాలు సేకరించి, పేదలకు ఆహారాన్ని అందిస్తున్నారు. అంతేకాదు ఎవరైనా తమ కుటుంబసభ్యుల పుట్టిన రోజులు, ఇతర కార్యక్రమాల సందర్భంగా పేదలకు భోజనం అందివ్వాలని భావిస్తే వారికి సహాయపడుతున్నారు. బుల్లితెర యాంకర్ రష్మీ ఇటీవల తన తాత వర్ధంతి సందర్భంగా అన్నదానం చేసేందుకు సంకల్పించింది. ఇందుకోసం రాబిన్‌హుడ్ ఆర్మీ వలంటీర్లను సంప్రతించి, వారి సేవలను వినియోగించుకుంది.

చిన్నారులకు బోధనలోనూ...

ఓల్డేజ్ హోంలు, అనాథాశ్రమాలకు దుప్పట్లు, ఇతర సరకులు పంపిణీ, ఆకలితో అలమటించే వారికి భోజనం అందించడమే కాకుండా పాఠశాలకు దూరంగా ఉన్న నిరుపేద చిన్నారులకు అక్షరాలను నేర్పడంలోనూ వలంటీర్లు ముందున్నారు. ఆర్మీలో వలంటీర్లుగా పనిచేస్తున్న టీచర్లు ఏవీఎన్ కళాశాల ఏరియా, తాటిచెట్లపాలెం, తదితర ప్రాంతాల్లో పేద పిల్లలకు తరగతులు నిర్వహిస్తున్నారు. అవసరమైన పుస్తకాలు, సామగ్రి అందించి మరీ సెలవు దినాల్లో పాఠాలు బోధిస్తున్నారు.



యాచకుడి ఆకలి తీర్చుతున్న వలంటీర్

సోషల్ మీడియా వేదికగా...

రాబిన్‌హుడ్ వలంటీర్ల సేవలు వినియోగించుకోవాలనుకునే వారు సోషల్ మీడియా వేదికగా వారిని సంప్రతిస్తున్నారు. పేదలకు భోజనాలు, ఇతర సరకులు, తదితరాలు అందించాలనుకునే వారు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వలంటీర్లను సంప్రదించి, తేదీ చెబితే ఆరోజు సంబంధిత ప్రదేశానికి చేరుకుని, పేదలకు పంపిణీ చేస్తారు. అంతేకాదు నగరంలోని హోటల్స్, ఇతర శుభకార్యక్రమాల్లో మిగిలిపోయిన ఆహారాన్ని సేకరించి రోడ్డు పక్కన అభాగ్యులకు అందిస్తారు. వలంటీరుగా పనిచేస్తున్న ఇమ్రాన్ తన సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

- మద్దిలపాలెం, ఆంధ్రజ్యోతి

లెక్చరర్‌గా చేస్తూనే...



పేదలకు సాయం చేయాలనే తపనతో వలంటీరుగా చేరాను. విరాళాలు సేకరించి, పేదల అవసరాలు తీర్చడం, దాతల వద్ద భోజనాలు సేకరించి అనాథలకు పెట్టడం అలవాటుగా మారింది. లెక్చరర్‌గా పనిచేస్తూ ఖాళీ సమయాల్లో వలంటీరుగా సేవలందిస్తున్నా. దీనికి నా భర్త హరికృష్ణ పూర్తిగా సహకరించడమే కాకుండా తాను కూడా వలంటీరుగా చేరారు. - ఎం.రేణుక, లెక్చరర్

డోనర్‌గా వచ్చి వలంటీరుగా..



రాబిన్‌హుడ్ ఆర్మీ వలంటీర్ల సేవలకు నాకు తోచిన విధంగా విరాళాలు ఇచ్చాను. అయితే సేవలో స్వయంగా పాల్గొనాలనే ఆసక్తితో వలంటీరుగా మారిపోయాను. అబుదాబీలో పనిచేస్తూ రెండు, మూడు నెలలకోసారి నగరానికి వస్తాను. ఇక్కడ విద్యార్థులకు పాఠశాల ఫీజులు చెల్లించడం, వ్యాధులతో బాధపడే వారికి, పేదలకు విరాళాలిస్తుంటారు. అయితే నా చేతులతో వారి అవసరాలు తీర్చడం మానసిక ఆనందాన్ని ఇస్తోంది.

- ఇమ్రాన్, ప్రైవేటు ఉద్యోగి

తెలుగు పండిట్‌గా పనిచేస్తూనే...



అనకాపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్నా. పాఠశాల ముగిశాక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను. పేదలను ఆదుకునే సమయంలో వారు చూపించే ఆప్యాయత సేవ చేయాలనే దృక్పథాన్ని మరింత పెంచింది. సెలవురోజుల్లో పేద పిల్లలకు పాఠాలు బోధించడం ద్వారా ఉపాధ్యాయ వృత్తికి మరింత న్యాయం చేశాననే సంతృప్తి కలుగుతోంది. - సంజీవ్‌కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

నర్సింగ్ కళాశాలకు 83 పోస్టులు మంజూరు

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్‌లోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీకి అదనంగా 83 పోస్టులను మంజూరుచేస్తూ వైద్య, ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా మంజూరు చేసిన పోస్టుల్లో వైస్ ప్రిన్సిపాల్-1, ప్రొఫెసర్స్-6, అసిస్టెంట్ ప్రొఫెసర్స్-7, లెక్చరర్స్-13 మొత్తంగా టీచింగ్ విభాగంలో 27 పోస్టులను మంజూరు చేసింది. నాన్ టీచింగ్ విభాగానికి సంబంధించి ఏవో-1, హౌస్ కీపర్ గ్రేడ్-1 - 1, లైబ్రేరియన్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, పర్సనల్ అసిస్టెంట్, డ్రైవర్ ఒక్కో పోస్టు మంజూరయ్యాయి డేటా ఎంట్రీ ఆపరేటర్-4, క్లీనర్/వ్యాన్ అటెండర్ రెండు, వార్డెన్ (ఫిమేల్) మూడు, హాస్టల్ అటెండెంట్ (ఫిమేల్) మూడు, కిచెన్ బాయ్ / టేబుల్ బాయ్ ఆరు, కుక్‌లు ఆరు, ఆఫీస్ సబార్డినేట్స్ మూడు, గార్డెనర్ మూడు, స్వీపర్ తొమ్మిది, క్లాస్ రూమ్ అటెండెంట్ రెండు, వాచ్‌మెన్ ఐదు, దోబీ రెండు మొత్తంగా 56 పోస్టులను మంజూరు చేసింది. వీటిని పదోన్నతి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేస్తారు.

విమ్స్‌లో సీబీఆర్ఎన్ సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్

ఆరిలోవ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో సెకండరీ లెవెల్ కెమికల్ బయోలాజికల్, రేడియోలాజికల్ న్యూక్లియర్ (సీబీఆర్ఎన్) మెడికల్ మేనేజ్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. గతంలోనే ఈ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. ఈ మేరకు కేంద్రం అనుమతులు జారీ చేసింది. అందుకు అనుగుణంగా సోమవారం ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన 1.8 ఎకరాలు స్థలాన్ని ఇప్పటికే కేటాయించారు. ఇందులో మూడంతస్తుల భవనాన్ని నిర్మించనున్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సీబీఆర్ఎన్ సెంటర్ కీలకంగా మారనుందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు.

టీడీఆర్‌లపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

వెంకోజీపాలెం, నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి): వివిధ దశలో ఉన్న టీడీఆర్‌లపై టౌన్‌ప్లానింగ్ అధికారులతో తన క్యాంపు కార్యాలయంలో సోమవారం జీవీఎంసీ కమిషనరు డాక్టర్ పి.సంపత్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని జోన్లలో విడుదల చేయాల్సిన టీడీఆర్‌ల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. టీడీఆర్‌ల విడుదలపై సమాచారాన్ని సంక్షిప్తంగా నివేదిక రూపంలో అందించాలని, అందుకు సంబంధించి టార్గెట్లను నిర్దేశించారు. టీడీఆర్‌ల విడుదలపై చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో అనధికార, అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి జోన్‌కు వాహనాలతో కూడిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేసి అనధికార, అక్రమ నిర్మాణాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకర్‌రావును ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న టీడీఆర్‌లకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకోవాలనుకునేవారు సంబంధిత జోన్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను సంప్రతించాలన్నారు.

మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీపై సీపీకి సీఐ ఫిర్యాదు

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీ సీహెచ్ పెంటారావుపై అదే పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా సీఐ మల్లేశ్వరి సీపీ శంఖబ్రత బాగ్చి సోమవారం ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో భాగంగా స్టేషన్‌లో ఏసీపీని కలిసేందుకు వెళితే 'గెట్ అవుట్' అన్నారని, తరచూ అగౌరపరిచేలా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన సీపీ ఏసీపీ పెంటారావుకు ఫోన్‌చేసి తీరుమార్చుకోవాలని హెచ్చరించారు. సీఐ ఫిర్యాదు మేరకు ఏసీపీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీ ద్వారకా తిరుమలరావుకు పంపించారు. ఏసీపీపై అదే స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా సీఐ ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేయడం పోలీస్‌వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 325 వినతులు

- స్వీకరించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- పరిష్కారానికి అధికారులకు ఆదేశం

మహారాణిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే వినతులు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. 325 వినతులు రాగా రెవెన్యూ విభాగానికి సంబంధించి 146, జీవీఎంసీకి సంబంధించి 41, పోలీసు విభాగానికి సంబంధించి 14, ఇతర శాఖలకు చెందినవి 124 అర్జీలు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినతుల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ చూపాలన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే ఫిర్యాదులను జిల్లాస్థాయి అధికారులు పరిష్కరించాలని సూచించారు. కాగా భోజన పథకం కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. మణి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అలాగే పాఠశాలల పారిశుధ్య కార్మికులు, వీఓఏలకు ఐదు నెలలుగా బకాయిపడిన వేతనాలు కూడా చెల్లించాలన్నారు. సెవెన్ హిల్స్ ఆసుపత్రి యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టాలని జిల్లా ఆస్పత్రుల నర్సింగ్ హోమ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఆస్పత్రి యాజమాన్యం 38 మంది కార్మికులను తొలగిస్తూ నోటీసులు జారీ చేసిందని, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ఎల్‌జీ పాలిమార్స్ ప్రమాదంలో గాయపడిన వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కొందరు నాయకులు కలెక్టర్‌కు విన్నవించారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ, ఇతర అధికారులు



సమస్యలు తెలుసుకుంటున్న మేయర్, జీవీఎంసీ కమిషనర్

పోలీస్ కమిషనరేట్‌కు 100 ఫిర్యాదులు

విశాఖపట్నం: నగర పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి వంద ఫిర్యాదులు అందాయి. సీపీ శంఖబ్రతబాగ్చి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీపీకి అందిన ఫిర్యాదుల్లో అత్యధికం కుటుంబ కలహాలు, భూ వివాదాలు, మోసానికి సంబంధించినవే ఉన్నాయి.

జీవీఎంసీలో 110 వినతులు

వెంకోజీపాలెం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 110 వినతులు అందినట్టు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తెలిపారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. మూడు రోజుల్లో సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మేయర్, కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

పేరం గ్రూపునకు బెస్ట్ లేఅవుట్ డెవలపర్ అవార్డు



అవార్డు అందుకుంటున్న పేరం గ్రూపు చైర్మన్ హరిబాబు

విశాఖపట్నం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): పేరం గ్రూపునకు బెస్ట్ లేఅవుట్ డెవలపర్ అవార్డు లభించింది. అబుదాబి రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ మీట్ -2024 ఈ అవార్డును ప్రకటించింది. పేరం గ్రూపు చైర్మన్ హరిబాబు అవార్డును స్వీకరించారు. తమ గ్రూపునకు అవార్డు లభించడం పట్ల సంస్థ ఉద్యోగులు, యాజమాన్య ప్రతినిధులు సంబరాలు చేసుకున్నారు. సంస్థ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన నాణ్యమైన పనులకు గుర్తింపుగా అవార్డు లభించిందని, సంస్థ చైర్మన్ హరిబాబు, యాజమాన్య ప్రతినిధులు గ్రీష్మా, గయానీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పోలీసులకు అర్హత పరీక్షలు

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం రేంజ్ పరిధిలో ఎస్ఐ అర్హత కోసం 40 మంది హెచ్‌సీలు, ఏఎస్‌ఐలకు సోమవారం రేంజ్ డీఐజీ పరీక్షలు నిర్వహించారు. కైలాసగిరిలోని జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు హెడ్‌క్వార్టర్స్‌లో చేపట్టిన అర్హత పరీక్షలను రేంజ్ డీఐఈ గోపీనాథజట్టీ పర్యవేక్షించారు. మూడు నూతన చట్టాలు, స్పెషల్ అండ్ లోకల్ లా, సైంటిఫిక్ ఎయిడ్, స్టేషన్ హౌస్‌లో రోటీన్ చట్టంపై రాత పరీక్షలు నిర్వహించారు. వీరికి మంగళవారం అవుట్‌డోర్, మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు వచ్చేనెల రెండోతేదీన తిరుపతిలో జరగనున్న శిక్షణకు హాజరవుతారు. డీఐజీ నేతృత్వంలో జరిగిన పరీక్షల్లో అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, ఐదోబెటాలియన్ కమాండెంట్ మల్లికా గార్గ్, రిజర్వు డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు మన్మథరావు, రామకృష్ణారావు, రమేష్, కాంతారావు, కార్యాలయ మేనేజరు సూర్యారావు పాల్గొన్నారు.



ఫొటో గ్యాలరీని ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విద్యుత్ దీపాల వెలుగులో కలెక్టరేట్

కలెక్టరేట్ @111

- చారిత్రక అంశాలతో ఫొటో గ్యాలరీ
- ప్రారంభించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పురావస్తు శాఖ సాంస్కృతిక వారసత్వ వారోత్సవాలు పురస్కరించుకుని 111 ఏళ్ల చరిత్ర కలిగిన విశాఖ కలెక్టరేట్ విశేషాలతో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఉత్తర్వుల మేరకు ఈనెల 19 నుంచి 25 వరకు సాంస్కృతిక వారసత్వ వారోత్సవాలు పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే కలెక్టరేట్ విశేషాలతో ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేశామని, త్వరలోనే జిల్లాలోని అన్ని చారిత్రక ప్రదేశాలకు సంబంధించిన విశేషాలతో భారీ ఎత్తున ఫొటో గ్యాలరీ అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌ను పలు రకాల రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

క్రైం... crime news

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- నలుగురికి తీవ్ర గాయాలు



క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

అనంతగిరి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిలకలగెడ్డ చెక్‌పోస్ట్ ఎకో పార్కు వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. విశాఖపట్నం శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన జె.రమేశ్, ఎం.చంద్రశేఖర్ ద్విచక్ర వాహనంపై అరకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో చిలకలగెడ్డ చెక్‌పోస్ట్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న గుమ్మకోట పంచాయతీ గొట్లిపాడు గ్రామానికి చెందిన మూట రమేశ్(17) మృతిచెందాడు. వెనుక కూర్చున్న దాసరితోటకు చెందిన కె.రామకృష్ణ, జి.రాము తీవ్రంగా గాయపడ్డాడు. జె.రమేశ్, ఎం.చంద్రశేఖర్‌లు కూడా తీవ్రంగా గాయపడ్డారు. అటవీశాఖ సిబ్బంది అందుబాటులో ఉండడంతో క్షతగాత్రులను ఆటోలో ఎస్.కోట ఏరియా ఆస్పత్రికి, మెరుగైన వైద్యసేవల కోసం విజయనగరం మహారాజా ఆస్పత్రికి తరలించినట్టు తెలిసింది. దీనిపై కేసు నమోదు చేయాల్సి ఉందని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

శ్రీకాకుళం ఇసుక రీచ్‌లలో భారీ దోపిడీ

- కలెక్టర్‌కు విశాఖ లారీ ఓనర్లు ఫిర్యాదు

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లాలోని రెండు నదుల్లో ఇసుక రీచ్‌ల వద్ద నిర్వహకులు భారీ దోపిడీకి పాల్పడుతున్నారని విశాఖ జిల్లా క్వారీ లారీ యజమానుల సంఘం ఆరోపించింది. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదికలో ఫిర్యాదు చేశారు. ఇసుక ఉచితమని ప్రభుత్వం చెబుతోందని పేర్కొంటూ విశాఖపట్నం నుంచి శ్రీకాకుళంలోని రీచ్‌ల వద్దకు వెళితే అక్కడ నిర్వాహకులు 10 టైర్ల లారీకి రూ.12వేలు, 12 టైర్ల బండికి రూ.14వేలు, 14 టైర్ల బండికి రూ.16వేలు తీసుకుంటున్నారన్నారు. వసూలు చేసిన మొత్తానికి రశీదు, బిల్లు ఇవ్వడంలేదన్నారు. తీరా శ్రీకాకుళం నుంచి విశాఖకు లారీ తీసుకువస్తే మధ్యలో అధికారులు తనిఖీలు చేసి సీజ్ చేయడం లేదా కేసులు నమోదుచేస్తున్నారని వాపోయారు. అదే శ్రీకాకుళం జిల్లాకు చెందిన లారీలకు ఎటువంటి రుసుం వసూలు చేయడంలేదని గుర్తుచేశారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం ఆరుగంటల వరకు ఇసుక లారీలను సిటీ పోలీసులను అనుమతించడంలేదన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని జిల్లాలో లారీ యజమానులను ఆదుకోవాలని సంఘం సభ్యులు కోరారు.

ఓచర్ సీనియారిటీ ఆధారంగానే బిల్లుల చెల్లింపు

జీవీఎంసీ కమిషనర్ ఆదేశం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విశాఖపట్నం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇకపై జనరల్ ఓచర్ సీనియారిటీ ఆధారంగానే బిల్లులు చెల్లించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లకు అడ్డదారిలో బిల్లులు చెల్లించేస్తుండడంపై 'మహా అక్రమం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై కమిషనర్ స్పందిస్తూ ఫైనాన్స్ విభాగం లోని ముఖ్య అధికారిని వివరణ కోరినట్టు తెలిసింది. కమీషన్లు మాట్లాడుకుని, తనకు ఎలా విజ్ఞప్తి చేయాలనేదానిపై మార్గదర్శకం చేసి పంపిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఇకపై ఇలాంటి విషయాలు తన దృష్టికి వస్తే కఠినచర్యలకు గురికావాల్సి ఉంటుందని హెచ్చరించినట్టు సమాచారం. దీంతో అదనపు కమిషనర్ (ఫైనాన్స్) పేరుతో వివరణ ప్రకటన జారీ చేశారు. ఇకపై వ్యక్తిగతకారణాలను చూపుతూ బిల్లులు త్వరగా చెల్లించాలని వచ్చే విజ్ఞప్తులపై స్పందించవద్దని కమిషనర్ ఆదేశించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

సింహాచలం పవిత్ర పుణ్య క్షేత్రం

- రామచంద్ర జీయర్‌స్వామి



ఆలయంలో జీయర్‌స్వామి

సింహాచలం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా మహిమాన్వితుడని భీమవరం ప్రాంతానికి చెందిన భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపకుడు త్రిదండి రామచంద్ర జీయర్‌స్వామి అన్నారు. సోమవారం ఆయన తన శిష్య బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు దేవాలయ ఏఈఓ ఆనందకుమార్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. బేడా మండప ప్రదక్షిణ చేసిన తరువాత అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి, శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. ఈ సందర్భంగా దేవాలయ స్థానాచార్యులు ఆలయ విశిష్టతను చెబుతూ భగవద్రామానుజాచార్యులు, కాంత కృష్ణమాచార్యులు భక్తితత్వాలను వివరించారు. అనంతరం జీయర్‌స్వామి శిష్యులకు అనుగ్రహ భాషణం చేశారు.